ప్రజాశక్తి
మంగళవారం 29 ఆగస్టు 2023
5
శ్రీకాకుళం

31న స్థాయీ సంఘ సమావేశాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాపరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు ఈనెల 31వ తేదీన నిర్వహిస్తున్నట్లు జెడ్పి సిఇఒ ఆర్.వెంకట్రామన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉయదం పది గంటలకు 2వ స్థాయి సంఘం, 11 గంటలకు 4వ స్థాయి, మధ్యాహ్నం 12 గంటలకు 7వ స్థాయి, ఒంటి గంటకు 1వ స్థాయి, మూడు గంటలకు 6వ స్థాయి, 4 గంటలకు 3వ స్థాయి, సాయంత్రం 5 గంటలకు 5వ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

జీడి 'మద్దతు' వరకు పోరాటం

- 20, 21, 22 తేదీల్లో ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేత
- రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.మోహనరావు

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మోహనరావు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేల మద్దతు ధర ప్రకటించే వరకు పోరాటం సాగుతుందని ఎపి రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.మోహనరావు స్పష్టం చేశారు. జీడి మద్దతు ధర కోరుతూ జీడి రైతుల సంఘం ఆధ్వర్యాన చేపట్టిన మోటారు బైక్ ర్యాలీని కంచిలి బస్టాండ్ వద్ద జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన చేపట్టిన ర్యాలీ కంచిలిలో ప్రారంభమై కవిటి, సోంపేట, మందస మండలాల్లోని పలు గ్రామాల మీదుగా పలాస వరకు సాగింది. పలాసలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి, జీడి వ్యాపారుల దోపిడీకి జీడి రైతులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తరుణంలో ధర ప్రకటించకుండానే గ్రామాల్లో కాటాలు వేసి, నగదు చెల్లించకుండా రెండు మూడు నెలలు బదులుపై జీడిపిక్కలు తీసుకెళ్తూ దోపిడీని యథేచ్ఛగా సాగిస్తున్నారని తెలిపారు.

మూడు నెలలుగా ప్రజాస్వామ్య పద్ధతిలో రైతులు అర్జీలు, నిరసనలు తెలియజేసినా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ స్పందించడం లేదన్నారు. జీడిపిక్కలనూ పంటల మద్దతు ధరల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర ప్రకటించి ఇటు ఉద్దానం, అటు గిరిజన జీడి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. జీడి రైతుల ప్రభుత్వానికి తెలియజేసే క్రమంలో మరో ఉధృత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమ తదుపరి కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 20, 21, 22 తేదీల్లో జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులకు వినతిపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. బైక్ ర్యాలీకి రైతు కుల సంఘం ప్రతినిధులు ఇప్పిలి కృష్ణారావు, జె.ప్రసాదరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు టి.భాస్కరరావు, కె.బాలాజీరావు, జీడి రైతుల సంఘం నాయకులు కె.ఢిల్లీరావు, కె.హేమారావు చౌదరి, కె.తవిటయ్య, జి.నీలకంఠం, కుత్తుం వినోద్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుబ్బ భాస్కరరావు, డి.భానమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, రైతుసంఘం నాయకులు ఎస్.లక్ష్మీనారాయణ, కె.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సింగూరు ఇసుక ర్యాంపులో ఉద్రిక్తత

- కూన రవికుమార్‌ను అడ్డుకున్న పోలీసులు
- టిడిపి శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట
- జీపులో ఆందోళనకారుల తరలింపు

రవికుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి - పొందూరు

మండలంలోని సింగూరు ఇసుక ర్యాంపులో ఇసుక అక్రమ తవ్వకాలపై టిడిపి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం చేపట్టిన పరిశీలనా కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ర్యాంపును పరిశీలించేందుకు టిడిపి శ్రేణులతో కలిసి వచ్చిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌ను ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యాన స్పెషల్ పార్టీ పోలీసులు అడ్డుకున్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ బిల్లులతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని దాన్ని అడ్డుకోకుండా, పరిశీలించేందుకు వెళ్తున్న తమను అడ్డకోవడమేమిటంటూ ప్రతిఘటించారు. దీంతో పోలీసులు, టిడిపి శ్రేణులకు మధ్య చోటుచేసుకున్న తోపులాటలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. రవికుమార్‌తో పాటు పలువురిని బలవంతంగా పోలీసు జీపు ఎక్కించి కింతలి కూడలిలో విడిచిపెట్టారు.

ఉదయం నుంచీ ఉద్రిక్తత

టిడిపి శ్రేణులను అడ్డుకునేందుకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ పోలీసులను రంగంలోకి దించారు. ఉదయం 10.30 గంటలకు సింగూరు వద్దకు చేరుకున్న రవికుమార్‌తో పాటు టిడిపి శ్రేణులకు ఇసుక ర్యాంపు పరిశీలనకు అనుమతి లేదని, ఇక్కడ్నుంచి వెళ్లిపోవాలని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అక్రమంగా సహజ వనరులను దోచుకుంటుంటే చూస్తూ ఊరుకునేది లేదంటూ, తాము ఇసుక ర్యాంపును పరిశీలిస్తామంటూ టిడిపి నాయకులు ముందుకు వెళ్లారు. వారిని ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.

ప్రభుత్వ తీరును నిరసించిన టిడిపి శ్రేణులు

ఇసుక అక్రమ ర్యాంపును పరిశీలించేందుకు వెళ్తున్న తమను అడ్డుకోవడమేమిటని కింతలి కూడలిలో కూన రవికుమార్ నిరసన తెలిపారు. పోలీసుల జులుం నశించాలని, ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అని, ఇసుకాసురుడు స్పీకర్ తమ్మినేని సీతారాం, భూ, ఇసుకాసురుల మంత్రి ధర్మాన దందాను అడ్డుకోవాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్, నాయకులు కూన వెంకటసత్యనారాయణ, అన్నెపు రాము, వండాన మురళీ, సింగూరు గణపతి, బొడ్డేపల్లి సత్యం, చింతాడ కృష్ణవాసుదేవరావు, బలగ శంకరభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ఉద్యమాలు

నివాళ్లర్పిస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ రంగంలో పాలకులు తీసుకొస్తున్న వినాశకర సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు, ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన నాటి పోరాటంలో ముగ్గురు అమరులయ్యారని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీల పెంచబోమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని గాలికి వదిలేసి ఏడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని, ఇప్పుడు నెలవారీ విద్యుత్ ఛార్జీలు పెంచడానికి రంగం సిద్ధం చేస్తోందని విమర్శించారు. ట్రూఅప్, ఇంధన, స్థిర, ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ తదితర పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై ప్రభుత్వం రుద్దుతోందని వివరించారు. ఏడాదిలో సుమారు రూ.నాలుగు వేల కోట్లకు పైగా ప్రజలపై భారాలు వేశారని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు కట్టలేక పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులపై ప్రభుత్వం పెనుభారం మోపుతోందని విమర్శించారు. మరోవైపు ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడతామని ప్రభుత్వం చెప్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. విద్యుత్ కొనుగోలులో ప్రైవేటు కంపెనీలకు అదనపు ధర ఇచ్చి ఆ భారాన్ని వినియోగదారులపై మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజలపై విద్యుత్ భారాలు మోపి అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, బాలవర్ధన్ రెడ్డి, బాలస్వామికి పూలమాల వేసి నివాళు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తకోట అప్పారావు, కె.సూరయ్య, ఎ.సత్యం, ఎం.గోపి, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

51,337 మందికి రూ.33.07 కోట్లు

- విద్యా దీవెన నిధులు జమ
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జగనన్న విద్యా దీవెన కింద 51,337 మంది విద్యార్థులకు రూ.33.07 కోట్లు వారి తల్లుల ఖాతాల్లో జమయ్యాయి. 2022-23 ఏడాదికి గానూ మూడో విడత జగనన్న విద్యా దీవెన ఆర్థికసాయం అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా నగరి నుంచి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 51,337 మంది విద్యార్థులకు నగదు జమ చేసినట్లు తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం అంగన్వాడీ దగ్గర నుంచి విదేశీ విద్య వరకు పలు పథకాల కింద నిధులు అందజేస్తోందన్నారు. విద్యకు పేదరికం అడ్డు కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం జగనన్న విద్యా దీవెన నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, పలు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

అవగాహన లేకుంటే నష్టపోతాం

- ప్రతిపక్షాల వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- పార్టీలో విబేధాలను ఎక్కడికక్కడ పరిష్కారం చేసుకోవాలి
- వైసిపి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో రెవెన్యూ మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై కేడర్‌కు అవగాహన లేకుంటే రాజకీయంగా నష్టపోతామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వైసిపి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడారు. అభివృద్ధి అంటే రోడ్లు వేయడం ఒక్కటే కాదని, ప్రజలు సంతృప్తిగా బతకడం, మెరుగైన విద్య, వైద్య సౌకర్యాలు అందించడం అందులో భాగం కాదా అని ప్రశ్నించారు. పరిపాలనను వికేంద్రీకరించి మన పిల్లలతోనే ప్రభుత్వ పథకాలను అందించే సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇది అభివృద్ధిలో భాగం కాదా అని అన్నారు. జిల్లాలో రూ.నాలుగు వేల కోట్లతో పోర్టు పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని... బుడగట్లపాలెం, మంచినీళ్లపేటలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని చెప్పారు. వైసిపి వచ్చిన తర్వాతే పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని మంజూరు చేసిందని, మరో రెండు నెలల్లో ప్రారంభించనున్నామని చెప్పారు. అభివృద్ధి జరగడం లేదన్న ప్రచారంతో కార్యకర్తలూ ఆరకమైన భ్రమల్లో ఉంటున్నారని, వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యవర్గంలో చోటు దక్కిన వారు మంచి అవకాశంగా భావించాలన్నారు. పార్టీలో తమకు గుర్తింపు రాలేదంటూ కొందరు మదనపడుతుంటారని, పార్టీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తే గుర్తింపు దానంతటదే వస్తుందని చెప్పారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కార్యవర్గ సభ్యులంతా తరుచూ సమావేశమవుతుండాలని సూచించారు. పార్టీలో ఏ స్థాయిలో ఉన్న విబేధాలు అక్కడే పరిష్కరించుకోవాలని చెప్పారు. పార్టీ కేడర్ లక్ష్యం నెరవేరేదాక కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు

పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని చెప్పారు. అభివృద్ధి ఏం చేశారని విమర్శలు చేస్తున్నారని, రాష్ట్రంలో ఎప్పుడైనా ఏ పంచాయతీకైనా కోటి రూపాయల నిధులు వచ్చిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. వచ్చే ఆరు నెలలు కీలకమని, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలని కోరారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ధర్మాన కృష్ణదాస్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులతో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు చింతాడ మంజు ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నియోజవర్గ ఇన్‌ఛార్జీలు దువ్వాడ వాణి, పిరియా సాయిరాజ్, నాయకులు కిల్లి కృపారాణి, దానేటి శ్రీధర్, ఎం.వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జెసి నవీన్

నేత్రదానంతో అంధత్వాన్ని రూపుమాపాలి

జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

నేత్రదానంతో అంధత్వాన్ని రూపుమాపవచ్చని, అందువల్ల నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ పిలుపునిచ్చారు. ఒకరి నేత్రదానంతో ఇద్దరు వ్యక్తులకు వెలుగును ప్రసాదించవచ్చని తెలిపారు. రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యాన 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమాన్ని కళ్యాణ్ మగటపల్లి నేత్రదాన సేకరణ కేంద్రం ఆధ్వర్యాన నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాలు ఈనెల 25 నుంచి వచ్చే నెల ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేత్రదానం అంటే చాలామందిలో అపోహ ఉందని, మరణించిన వ్యక్తి నుండి కార్నియాను మాత్రమే సేకరించి అంధులకు అమర్చడం ద్వారా ఇద్దరికి కంటి చూపును ప్రసాదించవచ్చని వివరించారు.

ఇప్పటి వరకు జిల్లాలో 486 మంది దాతల నుంచి నేత్రాలను సేకరించి, 777 మందికి కంటిచూపును ప్రసాదించినట్లు తెలిపారు. జిల్లాలో అంధులకు అవసరమైన కార్నియాలు లభ్యం కావడం లేదని, నేత్రదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహనరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ త్రినాథరావు, సెట్‌శ్రీ సిఇఒ బి.వి ప్రసాదరావు, పెంకి చైతన్య కుమార్, కె.సత్యనారాయణ, సుజాత, చిన్మయరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆహా క్యాంటీన్‌లో రూ.40కే భోజనం

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

డ్వాక్రా మహిళల ఆధ్వర్యాన నిర్వహించే ఆహా క్యాంటీన్‌లో రూ.40కే భోజనాన్ని విక్రయిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఆహా క్యాంటీన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంటీన్‌లో అన్నం, కూర, సాంబారు, పెరుగు కలిపి రూ.40కే అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్ కుమార్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

తెలుగు భాష దుస్థితికి పాలకులే కారకులు

మాట్లాడుతున్న ఉదయ్ కిరణ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

తెలుగు భాష ప్రస్తుత దుస్థితికి పాలకులే కారకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి ఆధ్వర్యాన తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తెలుగు భాషాభిమానులు మాట్లాడారు. ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 13 కోట్ల మంది ఉన్నారని చెప్పారు. దేశంలో రెండో అతి పెద్ద భాషగా వెలుగొందిన తెలుగు భాష నేడు నాలుగో స్థానానికి దిగజారడానికి పాలకుల విధానాలే కారణమన్నారు. అంతర్జాతీయంగా అంతరించే భాషల జాబితాలో తెలుగు చేరిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి నుంచే కళాశాల తెలుగు విభాగాధిపతి పి.వి రమణ మాట్లాడుతూ పలు శాస్త్రాలను విద్యార్థులు మాతృభాషలోనే సులువుగా గ్రహించి ఆకలింపు చేసుకోగలరని, ఆంగ్ల మాధ్యమాన్ని బలవంతం చేసే ప్రస్తుత విధానం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు భాషపై పట్టు కోసం కృషి చేయాలన్నారు. గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు వి.జి.కె మూర్తి మాట్లాడుతూ బిడ్డ అభివృద్ధికి తల్లి పాలు దోహదపడినట్లే విద్యార్థుల సమగ్ర వికాసానికి మాతృభాష ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. సభ్యులు నెట్టిమి రమణ ఆహ్వానం పలకగా, పి.సుధాకరరావు వందన సమర్పణ చేశారు. సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, తెలుగు అధ్యాపకులు నారాయణరావు, ఆర్.మధు, ఉప్పు త్రినాథరావు, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసులు రాజీ చేసుకోవాలి

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సెప్టెంబరు తొమ్మిదో తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు కేసులు రాజీ చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా విజ్ఞప్తి చేశారు. జిల్లా కోర్టులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నిరకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని, క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్ స్థాయిలో ఉండే కేసులు కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మోటారు ప్రమాద కేసులు, చెక్కు బౌన్స్, ల్యాండ్ ఎక్విజేషన్ కేసులన్నీ ఇక్కడ పరిష్కరించుకోవచ్చన్నారు. ఖర్చు లేకుండా సత్వర న్యాయం పొందగలరని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

విధి నిర్వహణలో అనారోగ్యం, ప్రమాదం తదితర కారణాల రీత్యా మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్‌పి జి.ఆర్ రాధిక భరోసానిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులతో మరణించిన పోలీసు ఉద్యోగి కుటుంబ సభ్యులకు రావాల్సిన బెనిఫిట్స్ కారుణ్య నియామకం కింద ఉద్యోగం, ఇతరత్రా ప్రయోజనాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగి అర్హులైన కుటుంబ సభ్యులకు ఉద్యోగ ప్రయోజనం త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగ ఖాళీలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరైనా ఇష్టపూర్వమైతే పోలీస్ ప్రధాన కార్యాలయానికి ప్రపోజల్ పంపించి ఉద్యోగం త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉద్యోగ ఖాళీలు తక్కువగా ఉన్నాయని, ఉద్యోగం వచ్చేందుకు ఆలస్యమవుతుందని తెలిపారు. ఇప్పటికే కొంతమంది వివరాలను కలెక్టరేట్‌కు పంపించామని చెప్పారు. ఉద్యోగంతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కుటుంబ సభ్యులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పుడు ఎటువంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. సమావేశంలో కార్యక్రమంలో ఎఎస్‌పి జె.తిప్పేస్వామి, ఎఆర్ డిఎస్‌పి డి.ప్రసాదరావు, సహాయ పరిపాలనా అధికారి జి.సత్య శోభారాణి, సెక్షన్ సూపరింటెండెంట్లు వై.లిల్లీబాయి, శ్రీనివాసరావు, బాలరాజు, కార్యాలయ సిబ్బంది, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'స్పందన'కు 210 వినతులు



వినతులు స్వీకరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 210 వినతులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి పలు సమస్యలపై అర్జీలదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అర్జీదారులకు అధికారులు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందనందునే అర్జీలు రీఓపెన్ అవుతున్నాయన్న సంగతి గుర్తెరగాలన్నారు. రీఓపెన్ అర్జీలు 12 ఉన్నాయని, వాటిని ఆయా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందనలో వచ్చిన అర్జీలకు గడువును బట్టి 24 గంటల నుంచి ఐదు రోజుల్లోగా పరిష్కారం చూపాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఐదు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇకపై అధికారులు ప్రతిరోజూ వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ప్రత్యేక ఉప కలెక్టర్ జి.జయదేవి, జిల్లా రెవెన్యూ అధికారి పి.మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పీడీ డి.వి విద్యాసాగర్‌తో కలిసి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఒ వి.ఎస్.ఎస్ లక్ష్మీప్రసన్న, డిఎంహెచ్‌ఒ బి.మీనాక్షి, జెడ్‌పి, సెట్‌శ్రీ సిఇఒలు ఆర్.వెంకట్రామన్, బి.వి ప్రసాదరావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఎమ్మెల్యే కృష్ణదాస్

క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి- పోలాకి

క్రీడల్లో క్రమశిక్షణ అనేది ప్రధాన అంశమని... క్రమశిక్షణతో కూడిన క్రీడాకారులే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. మండలంలోని ఈదులవలస ఎపి మోడల్ హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ ఆధ్వర్యాన జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ముద్దాడ విజయ వెంకట అప్పలనాయుడు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని, విద్యార్థి దశ నుంచే క్రీడలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అండర్-14 వాలీబాల్ సర్వీస్ చేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, నరసన్నపేట జెడ్‌పిటిసి చింతు రామారావు, ఈదులవలస సర్పంచ్ ముద్దాడ భాస్కర్ నాయుడు, బొరిగివలస సర్పంచ్ బగ్గు రమణయ్య, ఫిజికల్ డైరెక్టర్ నీలం పాల్గొన్నారు.

జల వనరులున్నా... సాగు సున్నా

- సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధిపై పాలకుల శీతకన్ను
- 30 శాతానికి సైతం నోచుకోని వరినాట్లు

మండల పరిధిలో సాగునీటికి అవసర మైన జల వనరులు సమృద్ధిగా ఉన్నా... పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాశీనత ఫలితంగా పంటలకు సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరుకి మండలంలో మినీ రిజర్వాయరుగా పిలుస్తున్న గంగాసా గరం, గోవింద సాగరం, సుంకిలి సాగరాల తోపాటు చిన్నా, పెద్దా సాగునీటి చెరువులు సైతం ఎక్కువే ఉన్నాయి. అయితే ఏటా మండల రైతాంగం మాత్రం తమ పంటల సాగుకు వర్షాలపైనే ఆధారపడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ప్రజాశక్తి- కంచిలి

ఏటా జూలై చివరి వారం, ఆగస్టు మొదటి వారంలోగా మండలంతోపాటు పరిసర ప్రాంతాల్లో వరినాట్లు పూర్తయ్యేవి. కానీ, ఆగస్టు పూర్తవుతున్నా ఇంటి వరకు కంచిలి మండలంతో 30 శాతానికి మించి వరినాట్లు పడలేదు. ఉపాధి హామీ భాగంగా చెరువుల్లో ఏటా పూడికలు తీస్తున్నా, పనుల్లో నాణ్యతలేమి ఇతరత్రా కారణాల వల్ల సాగునీరు నిల్వ లేకుండా పోతోందని రైతులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పెద్ద సాగరాల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించకపోవడం కూడా రైతుల పాలిట శాపంగా మారుతోంది. మండలంలో జలవనరులు పుష్కలంగా ఉన్నా వాటిని సరైన దిశగా అభివృద్ధి చేయకపోవడం రైతుకు కడగండ్ల తప్పడం లేదు.

సా...గుతున్న గంగాసాగర్ రిజర్వాయరు పనులు

సుమారుగా 1200 ఎకరాల ఆయకట్టు కలిగి, మండలంలోనే అతిపెద్ద సాగునీటి జలవనరుగా పేరుగాంచిన గంగాసాగర్ రిజర్వాయరు నిర్మాణ పనులు ఏళ్ల గడుస్తున్నా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. 2007లో మొదటి సారిగి రిజర్వాయరు ఏర్పాటు ప్రతిపాదనలు వచ్చి, భూ సేకరణ చేశారు. రూ.3 కోట్లతో పనులు ప్రారంభించినా పూర్తి కాలేదు. అనంతరం 2013 ఫిబ్రవరి 15న స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ రూ.6.3 కోట్ల అంచనా వ్యయంతో రిజర్వాయరు పనులకు శంకుస్థాపన చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి సాగరం చుట్టూ రాతితో గట్టు ఏర్పాటు చేశారు. అయితే తరువాత పనులకు నిధులు విడుదల కాకపోవడంతో మరలా పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం రిజర్వాయరు పనులు పూర్తిచేయాలంటే మరో రూ.4 కోట్లు నిధులు అవసరమవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల ఆశలు తీరేలా కనిపించడం లేదు. దీంతో ఈ సాగరం ఆయకట్టు రైతులంతా వర్షాలపైనే ఆధారపడుతున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసి, సాగరం నుంచి ప్రధానంగా వెళ్తున కుడి, ఎడమ కాలువలను సైతం పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపడితేనే లక్ష్యం నెరవేరుతుందని రైతులు చెబుతున్నారు.

ఏటా ఆగస్టు మొదటి వారానికి పూర్తిస్థాయిలో వరినాట్లు పడాల్సి ఉంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కంచిలి మండలంతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఇప్పటికీ 30 శాతానికి మించి వరినాట్లు పడలేదు. సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించకపోవడం, ఇతర ప్రత్యామ్నాయ వనరులు లేకపోవడంతో రైతాంగం పూర్తిగా వర్షాలపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పల్లపు ప్రాంతాల్లో మాత్రమే వరినాట్లు వేయగలిగారు. చాలా చోట్ల నారుమడులు వేసినా నీరందక ఉష్ణోగ్రతల కారణంగా ఏండిపోయాయి. ఇచ్ఛాపురం మండలంలో 9150 ఎకరాలకు గాను ఇప్పటి వరకు కేవలం 1900 ఎకరాల్లో మాత్రమే వరినాట్లు వేశారు. కంచిలి మండలంలో 12 వేల ఎకరాలకు 1,350 ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. అలాగే సోంపేట మండలంలో 10200 ఎకరాలకు, 1500 ఎకరాల్లో వరినాట్లు వేయగా, ఎద సుమారుగా 900 ఎకరాల్లో వేశారు. ఈ ఏడాది పంటల సాగు, దిగుబడులు తీవ్రస్థాయిలో తగ్గే అవకాశం ఉందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రైతులకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఉన్న గంగాసాగరం రిజర్వాయరు

రూ.1.42 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం

సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించి రూ.1.42 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపించాం. 17 పనులకు సంబంధించి ఈ ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

\- ఎం.ఎస్ పాణిగ్రాహి, ఇరిగేషన్ ఎఇ

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

శ్రీకాకుళం: స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజల అర్జీలు పరిష్కరించడంలో జాప్యం ఉండరాదని, ఫిర్యాదులపై సత్వరం స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్‌పి జి.ఆర్.రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదనపు ఎస్‌పిలు విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామితో కలిసి సోమవారం 52 మంది నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎస్‌పి ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కుటుంబ తగాదాలు 8, చీటింగ్ 4, సివిల్ అంశం 15, పాతవి 6, ఇతరత కారణాలు 19 ఫిర్యాదులు వచ్చాయి. పై ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి నివేదించాలని ఆదేశించారు.

ఇంటింటికీ తాగునీరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నీటి లభ్యత వినియోగం పై ప్రతి ఒక్కరూ సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తోందని పేర్కొన్నారు..ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో సుమారు రూ.90.32 లక్షల నిధులతో పాత నిమ్మతోర్లడ గ్రామంలో సుమారు 34.97 లక్షల నిధులతో, మర్రికొత్తవలస గ్రామంలో సుమారు 55.03 లక్షల వ్యయంతో, నిమ్మ తొర్లాడ గ్రామంలో సుమారు 57.20 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి పథకాన్ని సోమవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరికి అందించడమే తమ ప్రభుత్వం అంతిమ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జల జీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు తన వంతు కషి చేస్తున్నట్లు తెలిపారు. మమారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న జనాభాకి సరిపడా నీటి వనరులు సష్టించే దిశగా అడుగులు పడుతున్నాయి. భూగర్భ జలాల సద్వినియోగం పై గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించేలా చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తమ్మినేని శ్రీరామ్ మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచులు మెట్ట ఆనందరావు, సోమరాజు తేజ, వైస్ సర్పంచ్ గురుగుబెల్లి సూర్యనారాయణ, ఎంపీటీసీ కూటికుప్పల సన్యాసిరావు, స్థానిక నాయకులు మండల వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, వైఎస్సార్ పార్టీ సర్పంచులు , ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : శిలాఫకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

నందిగాం: గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా త్వరితగతిన ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం నందిగాం మండలం దీనబంధుపురం, తమలాపురం గ్రామాల్లో సర్పంచ్ మడపాల సంజీవరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం పనులకు నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు బార్నాన బాలకష్ణ, సర్పంచి తమిరి రాజు బోరుభద్ర సోమేశ్వరరావు, వైఎస్సార్‌సిపి నాయకులు పద్ద బుల్లి నాయుడు, బి.బాబురావు, టి.దేవేంద్ర రావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- సోంపేట

వెంకటరావు (ఫైల్)

మండలంలోని కర్తలపాలెంకు చెందిన పండూరు వెంకటరావు (58) విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెంకట్రావు ఇంట్లో వాటర్ మోటర్ మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతుడి భార్య హేమావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బారువ ఎస్ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- కవిటి

కవిటి మండలం బిజిపుట్టుగ హైస్కూల్లో విద్యార్థులకు సోమవారం క్రీడా పోటీలు నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బల్లెడ రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో హై జంప్, లాంగ్ జంప్, డిస్క్ త్రో, షాట్ పుట్, జావలిన్ తో పాటు కబాడీ, కోకో క్రీడలను నిర్వహించారు. విజేతలకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం బహుమతులు అందజేయనున్నట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ తెలిపారు.

ఉపాధ్యాయుడిని నియమించాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

వినతిపత్రం అందజేస్తున్న ఆదినాయుడు

మండలంలోని పరశురాంపురం పంచాయతీ నందవ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు కోరారు. ఎంఆర్‌సిలో ఎంఇఒ పద్మనాభంను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈస ందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలలో 40 మంది విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయులు ఉండడంతో అందరికీ పాఠాలు బోధించడం కష్టతరంగా ఉందని వివరించారు. అదనంగా మరో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. అలాగే 40 మంది విద్యార్థులు ఒకే గదిలో విద్యను అభ్యసించడం కష్టంగా ఉందని, అదనపు భవనం నిర్మించాలని కోరారు.

సాంకేతిక పద్ధతులు అవలంబించాలి

వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్

యంత్రాలను పంపిణీ చేస్తున్న జెడి శ్రీధర్

ప్రజాశక్తి - రణస్థలం

రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలు కె.శ్రీధర్ సూచించారు. పైడిబీమవరం గ్రామ పరిధిలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన విత్తనం, ఎరువు ఒకేసారి వేసే యంత్రాలను రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫెర్టి కమ్ సీడ్ డ్రిల్ యంత్రాల ద్వారా వరి సాగు చేపట్టడంతో సాంప్రదాయ పద్ధతితో చేసే నారు పెంపకం, పొలం దమ్ము చేయడం, నాట్లు వేసే విధానాలు ఉండవని అన్నారు. సాగు ఖర్చు సుమారు రూ.5 వేలు వరకూ ఆదా అవుతుందని తెలిపారు. విత్తనాలూ ఎకరాకు 15 కిలోలు మాత్రమే సరిపోతాయని అన్నారు. ఈ పద్ధతి వల్ల విత్తనాలు ఆదా అవుతాయన్నారు. రైతు శిక్షణ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ త్రినాథ్‌స్వామి మాట్లాడుతూ యంత్రాల వల్ల నేలలో సేంద్రీయ కర్బన శాతం తగ్గిపోతుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సేవలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాసరావు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు, మండల ఎఒ డి.విజయభాస్కర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది పి.తవిటినాయుడు, బి.లక్ష్మీనరసింహమూర్తి పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న తిరుపతి

ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

ఇచ్ఛాపురం : స్థానిక మోడల్ స్కూల్‌లో నియోజక వర్గస్థాయి మోడల్ స్కూల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు విజయవంతంగా ముగిశాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.శివప్రసాదరావు తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న ఇచ్ఛాపురం, రాజపురం, సోంపేట, ఎంఎస్.పల్లి కంచిలి మోడల్ స్కూల్ స్థాయిలో ఈ టోర్నమెంట్ పోటీలు సోమవారం నిర్వహించారు. బాలికల విభాగంలో పురుషోత్తపురం బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో కవిటి మండలం మోడల్ స్కూల్ బాలికలు నిలిచారు. పురుషుల విభాగంలో ఎంఎస్ పల్లి, కంచిలి బాలురు ప్రథమ స్థానంలో నిలిచారు. పురుషోత్తపురం బాలురు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ నెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్విరామంగా నాలుగు మోడల్ స్కూల్స్‌కి పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీ సోంపేటలో, వాలీబాల్ పోటీ ఎంఎస్ పల్లిలో, కబడ్డీ రాజపురంలో, షటిల్ బ్యాడ్మింటన్ పురుషోత్తపురం లో నిర్వహించారు. విజేతలకు బహుమతులను నాలుగు మండలాల మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్ళ, రెండో వార్డు కౌన్సిలర్ చాట్ల తిరుపతి, మూడో వార్డు ఇన్‌ఛార్జి బాలాజీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అశోక్, నారాయణ, అనుష పాల్గొన్నారు.

ఓ ఇంటి వద్ద ఉన్న ఎలుగు

ఎలుగు హల్‌చల్

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఉద్దాన ప్రాంతానికి ఎలుగుబంటి భయం వీడడం లేదు. గతేడాది కిడిసింగి, వజ్రపుకొత్తూరులలో బీభత్సం సష్టించిన సంగతి తెలిసిందే. ఈ దాడులలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి జీడి తోటల్లో అడపాదడపా కనిపించే ఎలుగుబంటి ఏకంగా గ్రామంలోకి రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అక్కుపల్లి, గుణుపల్లి, ఒంకులూరు, పల్లిసారథి, బాతుపురం, చినవంక తదితర గ్రామాల పరిధిలో వీటి సంచారం అధికంగా ఉంది. తాజాగా సోమవారం బాతుపురం గ్రామంలోకి చొరబడి ఒక ఇంటి వద్ద తిష్ట వేసింది. గ్రామస్తులు భయంతో పరుగులు తీశారు. యువకులు సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టారు. దీపం వెలిగించే నూనె కోసం ఆలయాల్లోకి చొరబడేవని, ప్రస్తుతం పగటిపూట ఏకంగా ఆవాసాల్లోకి వచ్చేస్తున్నాయని అక్కడున్నవారు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులు దష్టి సారించి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక ప్రభుత్వ కళాశాల రహదారిపై మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానికులతో కలిసి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తున్నా కనీసం పంచాయితీ పాలక పక్షం గాని, ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. దోమలు విజృంభించి స్థానికులు. రోగాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధితాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రాస్తారోకో నిర్వహిస్తున్న స్థానికులు


వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వ్యాసరచన పోటీలకు స్పందన

ఇచ్ఛాపురం: జ్ఞానభారతి పాఠశాలలో తెలుగు భాషాది నోత్సవం సందర్భంగా 'వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'జ్ఞానభారతి సీనియర్ సెకండరీ స్కూల్లో సోమవారం తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా 'గిడుగు - తెలుగుభాషా విశిష్టత'పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో నాలుగు నుంచి పదో తరగతి విద్యార్థులు 91 మంది పాల్గొన్నారు. విద్యా సంస్థల కార్యదర్శి జోహర్ ఖాన్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వి.రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, ఎఒ ప్రేమ్ సర్తాజ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమారు పాల్గొన్నారు.

శివారు భూములకు సాగునీరు ఏదీ?

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి టిడిపి నాయకులపై కేసులు పెట్టడం, భవనాలు కూల్చడం తప్ప పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు ఈ నాలుగున్నరేళ్లలో శివారు భూములకు వంశధార సాగునీరు ఇచ్చారా? అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ప్రశ్నించారు. మండలంలోని మోదుగులపుట్టి సమీపంలో ఉన్న వంశధార ప్రధాన కాలువను సోమవారం పరిశీలించారు. అనంతరం సెల్ఫీ ఛాలెంజ్ ఫొటో తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని చెబుతూ సాగునీరు అందించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు సకాలంలో వంశధార నీరు అందించలేకపోవడం వల్లే ఉబాలు వేయకుండా ఎదలు వేసుకునే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. ఆగస్టు నెల పూర్తి కావస్తున్న వంశధార నీరు విడుదల చేయకపోవడంతో రైతులు అల్లరి పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, బి.నాగరాజు, దువ్వాడ సంతోష్‌కుమార్, దువ్వాడ శ్రీహర్ష, వడ్డీ యాదగిరి, దశరథ, అవుగాహన షణ్ముఖరావు, శశిభూషణరావు, మరడ దుర్యోధన, చంద్రశేఖర్, అంబల లక్ష్మణరావు, కొర్ల విష్ణు, కణితి సన్యాసి పాల్గొన్నారు.

సెల్ఫీ తీస్తున్న గౌతు శిరీష

స్టాఫ్ ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్

ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఎల్.చంద్రశేఖర్ జాతీయస్థాయిలో ఆల్ ఇండియా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు శ్రీకాకుళం రీజనల్ సెక్రెటరీ కె.సిహెచ్. వెంకటరమణ అధ్యక్షతన స్థానిక రామలక్ష్మణ్ కూడలి ఉన్న బ్రాంచ్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు స్టాఫ్ ఫెడరేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంపిక కావడం మన అమరావతి సర్కిల్‌కి లభించిన గొప్ప గౌరవమని కొనియాడారు.

పంచాయతీ నిధులు సచివాలయాలకా?

ప్రజాశక్తి- పొందూరు

శ్రీలక్ష్మి
గోరింట సర్పంచ్

గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తూ వైసిపి ప్రభుత్వ తీసుకొచ్చిన సచివాలయాల వ్యవస్థ నడపడానికి పంచాయతీ నిధులను వినియోగిస్తారా? అంటూ గోరింట పంచాయతీ సర్పంచ్ చింతాడ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలను పాలించే పంచాయతీలకు, సర్పంచ్‌లకు గౌరవం లేకుండా చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని విమర్శించారు. ఇప్పటికే పంచాయతీ నిధులను అక్రమంగా వాడేసి నిధులు లేకుండా చేసిన వైసిపి ప్రభుత్వం ఉన్న అరకొర నిదులను సచివాలయాల నిర్వాహణకే సరిపోతుందని వాపోయారు. దీంతో గ్రామాల్లో కనీస మౌలిక వసతులైన పారిశుధ్యం, వీధిదీపాలు నిర్వాహణ వంటివి నిర్వహించుకోలేని దుస్థితితోకి పంచాయతీలు తయారయ్యాయని వాపోయారు. సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చామని గొప్పలుపోతున్న సిఎం వాటి నిర్వహణకు నిధులు ఇవ్వలేరా? అని ప్రశ్నించారు.

ల్యాప్‌టాప్‌లను అందజేస్తున్న డైరెక్టర్ జగదీశ్వరరావు

ట్రిపుల్ ఐటి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి విద్యార్థులకు డైరెక్టర్ పి.జగదీశ్వరరావు ల్యాప్‌టాప్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. యూనివర్సిటీలో విద్య, క్రీడా సదుపాయాలు చాలా బాగున్నాయన్నారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, గేదెల రవి, రఘుపతిరావు, పిఆర్‌ఒ మామిడి షణ్ముఖ, అధ్యాపక, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

నేడు 'కవ్వం' కవితా సంపుటి ఆవిష్కరణ

పలాస : గిడుగు రామమూర్తి జయంతితోపాటు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కాశీబుగ్గ లోని గణపతి రెసిడెన్సీలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిశితాసి రాసిన పాటలు, గేయాలు, 'కవిత సంపుటి 'కవ్వం'ను ఆవిష్కరిస్తున్నామని కళింగసీమ సాహిత్య సంస్థ అధ్యక్షుడు సన్నశెట్టి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి చెమట చుక్కల వల్ల ఈ సమాజం కొనసాగుతుందో, ఎవరు ఈలోకానికి పట్టెడు అన్నం పెట్టి తాము మాత్రం ఆకలి చావు చస్తున్నారో.. అదిగో అటువంటి అట్టడుగు జనం పాటలూ కవితల సంకలనమే నిశితాసి సృజనగా మనం అందుకోబోతున్న "కావ్యమే ఈ 'కవ్వం' అని అన్నారు. హరిపురం మార్పు ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ మట్ట ఖగేశ్వరావు కవ్వంను ఆవిష్కరిస్తారని తెలిపారు. అతిథులుగా ప్రముఖ వైద్యులు మల్లేశ్వర రావు, తెప్పలు ఆనంద్, ఉత్తరాంధ్ర జానపద సాహిత్య పరిశోధక రచయిత కూర్మారావు, ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు రుద్రమూర్తి, జర్నలిస్టు జగదీష్ పాల్గొంటారని వివరించారు.

రాజగోపాలరావుకి నివాళి

పలాస : ప్రజల పక్షాన నిలబడిన నేత బొడ్డేపల్లి రాజగోపాలరావు అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గలో మాజీ ఎంపీ రాజగోపాలరావు విగ్రహానికి సోమవారం పూలమాల లు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సుగర్, వంశధార ప్రాజెక్టు ఏర్పాటుకు కీలకపాత్ర పోషించారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్ రావు, బి.నాగరాజు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, కృష్ణమూర్తి, టి.గంగారాం, దువ్వాడ సంతోష్‌కుమార్, శ్రీహర్ష, సప్ప నవీన్ పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

కవిటి: పై చిత్రాలను చూసి వర్షాలకు పంట పొలాల్లో దమ్ము చేశారేమోనని పొరపడకండి. అవి రహదారులే. కవిటి మండలం పాత కొజ్జిరియా, వడ్డిజల్లుపుట్టుగ, దుర్గమ్మపుట్టుగ గ్రామాల రహదారుల పరిస్థితి ఇదీ. పాలకులు పట్టించుకోకపోవడంతో ఇలా గోతులు ఏర్పడి దమ్ముమడుల్లా మారుతున్నాయి. దీంతో గ్రామస్తులు పలు అవస్థలు పడుతున్నారు. కనీసం అధికారులైనా స్పందించి తమ గ్రామాల్లో నాణ్యమైన రహదారులు వేయాలని వీరు కోరుతున్నారు.

దుర్గమ్మపుట్టుగకు వెళ్లే రహదారి

దాడి కేసుపై డిఎస్‌పి విచారణ

బూర్జ: మండలంలోని గుత్తావలిలో శనివారం దళితులపై దాడి కేసులో శ్రీకాకుళం డిఎస్‌పి శృతి సోమవారం ఆరా తీశారు. అగ్రవర్ణాలకు చెందిన సనపల సురేష్ కుమార్ తనపై దాడి చేశారని గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న ఎలగాడ జగన్నాథం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు డిఎస్‌పి గుత్తావల్లి వెళ్లి విచారణ చేపట్టారు. ఇటు దళితులతో, అటు అగ్రవర్ణానికి చెందిన సురేష్ కుమార్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదికను పంపిస్తానని తెలిపారు ఆమెతో పాటు ఎస్ఐ అశోక్‌బాబు పోలీసులు ఉన్నారు.

విచారణ చేస్తున్న డిఎస్‌పి శృతి

చెక్కును అందజేస్తున్న మంత్రి అప్పలరాజు

సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

పలాస : కాశీబుగ్గకు చెందిన పొట్నూరు హేమలత అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న తెలుసుకున్న మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తులు పంపించారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2 లక్షలు విడుదలైంది. ఈ చెక్కును హేమలతకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, వైస్ చైర్మన్ కృష్ణారావు, మున్సిపల్ విప్ దుర్గాశంకర్‌పండా, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, పొట్నూరు కన్న పాల్గొన్నారు.

'ఎంజిఆర్' హర్షం

గోవిందరావు

పాతపట్నం : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర మంత్రులు, ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రూ.వంద స్మారక నాణెం సోమవారం విడుదల చేశారు. దీనిపై పాతపట్నం నియోజకవర్గ టిడిపి నాయకులు మామిడి గోవిందరావు హర్షం తెలిపారు. ఎన్‌టిఆర్ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇచ్చి సగౌవంగా సత్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.

టిడిపిలో జనార్ధనరావు చేరిక

ఆమదాలవలస : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఎన్‌జిఒ సంఘం మాజీ నాయకుడు పేడాడ జనార్ధనరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి టిడిపిలో చేరారు. జనార్ధనరావు విజయనగరం జిల్లా కాళింగ సంఘం అధ్యక్షుడిగా ప్రస్తుతం ఉన్నారు. ప్రభుత్వ మాజీ విప్ కూన రవికుమార్ ఆధ్వర్యాన విజయవాడలోని టిడిపి కార్యాలయంలో చంద్రబాబును కలిశారు.

అర్హతే ప్రామాణికం

శాసనసభ స్పీకర్ సీతారాం

పథకాలను వివరిస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

అర్హతే ప్రామాణికంగా ప్రతి లబ్ధిదారునికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని దల్లిపేటలో సర్పంచ్ కంబాపు నీలవేణి ఆధ్వర్యాన సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం ఇంటింటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, కంబాపు సూర్యారావు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఆదర్శ రైతుకు సన్మానం

సన్మానిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ బ్రాహ్మణ వీధికి చెందిన నాగరాజు రాష్ట్ర ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలాస వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వ్యవసాయ అధికారులు ఘనంగా సన్మానించారు. మండలంలోని కైజోల రైతు భరోసా కేంద్రం లో పని చేస్తున్న ఇన్చార్జి ఎం. సంధ్యారాణికు పదోన్నతి రావడంతో ఆమెకు పలాస వ్యవసాయ శాఖ ఎడిఎ ఎల్ వి మధు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస రైతుకు ఉత్తమ రాష్ట్ర ఆదర్శ రైతు అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు సర్వ సాధారణమని, చేసిన సేవలే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ పొలారావు, ఎఇఒ పాపారావు, ఉద్యానవన శాఖ ఎఒ శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కేలండర్ ఏది?

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- పొందూరు

ఏటా జనవరి నెలలో జాబ్ కేలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగాలను కల్పిస్తానంటూ నిరుద్యోగ యువతను వైసిపి ప్రభుత్వం మోసగించిందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలగ ప్రహర్ష పేర్కొన్నారు. పొందూరు పట్టణంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ అధ్యక్షతన టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యాన సోమవారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా జాబ్ కేలెండర్ అంటూ బూటకపు హామీలను గుప్పించి నిరుద్యోగ యువతను మోసం చేశారని అన్నారు. అలాగే అమ్మఒడికి సృష్టించిన అడ్డంకులు, విద్యాదీవెన, వసతిదీవెన పేరుతో వంచిస్తున్న ప్రభుత్వ విధానాలపై నిరసిస్తూ స్థానిక సిస్టమ్ కళాశాల నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీని చేపట్టారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ గుర్రాల సుమంత్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ మెండ దాసునాయుడు, బలగ శంకరభాస్కరరావు, తెలుగు యువత నాయకులు లోలుగు వెంకట్, అల్లు తారకేశ్వరరావు, బాడాన శేషగిరినాయుడు, శ్రీరంగ, వాసుదేవరావు, బుజ్జి, అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు.

శభాష్ సాయికృష్ణ

అమెరికన్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

వెంకట సాయికృష్ణ

ప్రజాశక్తి- మందస

మండలంలోని హరిపురానికి చెందిన లండ మోహన్ వెంకట సాయికృష్ణ అమెరికన్ యూనివర్సిటీ స్కాలర్ షిప్‌నకు ఎంపికయ్యారు. వాషింగ్టన్‌లోని కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అమెరికా యూనివర్సిటీలో రెండేళ్లపాటు ఎంఎస్ డేటా సైన్స్ ప్రోగ్రాం చదివేందుకు యూనివర్సిటీ అధికారులు వెంకటసాయిని ఎంపిక చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు అందుకున్నారు. రెండేళ్లకుగాను రూ.20 లక్షలు స్కాలర్ షిప్ అందిస్తారు. యూనివర్సిటీలో చదివేందుకు వెంకటసాయికి ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తారు. వెంకటసాయి తల్లిదండ్రులు లండ రాజారావు, లండ ఉమారాజేశ్వరిలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గీతం యూనివర్సిటీలో బిటెక్ చేసిన సాయి అమెరికా యూనివర్శిటీ స్కాలర్షిపునకు ఎంపిక కావడం పట్ల హరిపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తాను ఉన్నత స్థాయికి చేరుకొని దేశం కోసం తన ప్రతిభను ఉపయోగిస్తానని సాయి తెలిపారు.

ప్రమాద బీమా అందజేత

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బి.గొనపపుట్టుగ పంచాయతీ తుంగాన పుట్టుగ గ్రామానికి చెందిన జనసైనికుడు తుంగాన వెంకటేష్‌కు జనసేన పార్టీ తరుపున ప్రమాద బీమా చెక్కును నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రాజు సోమవారం అందజేశారు. కొద్దిరోజులు క్రితం వాహన ప్రమాదానికి గురైన వెంకటేష్ చేతికి బలమైన గాయమైంది. అయితే వెంకటేష్ కు జనసేనపార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా కింద రూ.44 వేల చెక్కును పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన రెడ్డి, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, గ్రామ పెద్దలు తుంగాన చిరంజీవులు, తుంగాన రామారావు, తుంగాన మోహనరావు, తుంగాన ఇంద్రరావు, జన సైనికులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న జనసేన నాయకులు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

43rd Years ANNIVERSARY

ప్రత్యేక అనుబంధం

Advt. Feature

టెక్కలి డివిజన్

మంగళవారం 29-8-2023 12 పేజీలు

(10లో)

ప్రజా పక్షాన ప్రస్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

'ప్రతి అక్షరం ప్రజల పక్షం' ఆశయ లక్ష్యంతో పత్రిక నిర్వహణలో ఎన్నెన్నో ఆటుపోట్లును అధిగమిస్తూ ప్రత్యామ్నాయ పత్రికగా ప్రజాశక్తి 42 వసంతాలను పూర్తి చేసుకుంది. ప్రపంచీకరణ యుగంలో మీడియా రంగం కార్పొరేట్‌శక్తుల కౌగిలిలోని చేరిన పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పత్రికగా ప్రజాశక్తి సుస్థిరత సాధించాలని విస్తరణ ప్రయాణం సాగిస్తోంది. ప్రజల పక్షాన అక్షర ఆయుధంతో యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ప్రజాశక్తికి 42 ఏళ్లు పూర్తి చేసుకున్న చరిత్రకే పరిమితం కాదు. పత్రికకు జాతీయోద్యమ కాలం నుంచి ఎనిమిది దశాబ్దాల వారసత్వ చరిత్ర ఇమిడి ఉంది. తెలుగు పత్రికా రంగానికి వందేళ్ల పైబడిన చరిత్ర ఉంటే, కాశీనాథుని నాగేశ్వరరావు సారథ్యంలో 1908లో ఆంధ్రపత్రిక వారపత్రికగా మొదలై 1914లో దినపత్రికగా ప్రారంభమైంది. ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లోంచే అభ్యుదయ, సోషలిస్టు, కమ్యూనిస్టు భావజాల పత్రికలు వచ్చాయి. 1937 డిసెంబరులో మొట్టమొదటిసారిగా సోషలిస్టు భావజాల పత్రిక నవశక్తి రాజమండ్రిలో (మిగతా...2లో)

ప్రజా పక్షాన ప్రస్థానం

(మొదటిపేజీ తరువాయి)

ముద్రణ మొదలైంది. ఆ తర్వాత విజయవాడ నుంచి ముద్రణ ఆరంభమైంది. ముద్దుకూరి చంద్రశేఖరరావు పత్రికకు సంపాదకునిగా ఉండేవారు. నవశక్తి పత్రిక తీసుకొచ్చిన రెండేళ్ల నాడు రెండో ప్రపంచ యుద్ధం ముంచుకొచ్చింది. ఆ కాలంలో రహస్యంగా స్వతంత్ర భారత్ పేరుతో పత్రికను తీసుకొచ్చారు. యుద్ధం ముగియడం, నిర్బంధం తగ్గడంతో 1942 జూన్ 17న ప్రజాశక్తి పేరుతో వారపత్రిక మొదలైంది. నాటి ప్రజాశక్తికి ముద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా ఉన్నారు. 1945 డిసెంబరు నుంచి విజయవాడలో దినపత్రికగా ప్రజాశక్తి ముద్రణ మొదలైంది. బ్రిటిష్ వలస పాలన 1947లో ముగిసినా, తెలుగునాట నైజాం నవాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిచింది. కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధం సాగింది. ఆ సమయంలోనే ప్రజాశక్తి కార్యాలయంపై పోలీసులు దాడి చేసి, ఆస్తులను ధ్వంసం చేశారు. దీంతో పత్రిక ముద్రణ నిలిచిపోయింది. ఉద్యమం ముగిసిన తర్వాత 1951 నవంబర్ 21 నుంచి ప్రజాశక్తి ముద్రణ మొదలైంది. ఆ తర్వాత తెలుగునాట ఉద్యమం మొదలైంది. అదే సమయంలో విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే నినాదాన్ని పుచ్చలపల్లి సుందరయ్య వినిపించారు. ఆ కాలంలోనే ప్రజాశక్తి స్థానంలోనే విశాలాంధ్ర పేరుతో 1952 జూన్ 22న పత్రిక మొదలైంది. నాటి పత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావు సంపాదకులుగా ఉండడంతో, ఆయన్ను తొలినాటి కమ్యూనిస్టు పత్రికా పితామహునిగా వర్ణిస్తారు. ఆ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమంలో తీవ్రమైన సైద్ధాంతిక విభేదాలు తలెత్తాయి. తిరిగి ఆ పత్రికా వారసత్వాన్ని 1966 సెప్టెంబర్ 1న జనశక్తి పేరుతో దినపత్రికగానే కొనసాగించడమైంది. పత్రిక ప్రారంభించిన రెండేళ్లకే మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం మితవాదం పోయి అతివాదం మొదలైంది. ఉప్పెనగా వచ్చిన అతివాదం దారితప్పడంతో 1968 జూలై 28న ప్రజాశక్తి పేరుతో మాసపత్రికను తీసుకురావడమైంది. ఆ తర్వాత ప్రభుత్వ నిర్బంధాలు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ వార, దినపత్రికలుగా మారుతూ ప్రజల ముంగిట ఉంటూ వచ్చింది. తిరిగి జవసత్వాలను సమకూర్చుకొని ఉద్యమ శ్రేయోభిలాషుల సహకారంతో 1981 ఆగష్టులో విజయవాడ కేంద్రంగా ముద్రణ మొదలైంది. కమ్యూనిస్టు పత్రికల సంపాదకులుగా ఉన్న మోటూరి హనుమంతరావు నేటి ప్రజాశక్తికి వ్యవస్థాపక సంపాదకులుగా వచ్చి పత్రికకు వన్నె తెచ్చారు. ఎంహెచ్ సారథ్యం అనంతరం సాహితీ సంస్థ చైర్మన్ కొరటాల సత్యనారాయణ ప్రజాశక్తి లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు అన్నివిధాలా శ్రమించారు. ప్రజాశక్తి పత్రికకు 1987లోనే ప్రత్యేక గుర్తింపు లభించింది. రాజీవ్‌గాంధీ భోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేయడంతో పాటు రాజకీయ మార్పులకు దారితీసింది.

హిందూ ఆంగ్ల పత్రిక వెలికితీసిన ఆ పత్రాలను తెలుగు పత్రికల్లో ప్రజాశక్తికి ఇవ్వాలని ఆ పత్రిక సహ సంపాదకులు ఎన్.రామ్ నిర్ణయం తీసుకున్నారు. ఆ కుంభకోణం వార్త తొలుత ప్రజాశక్తిలో రావడం సంచలనం కలిగించింది. ప్రత్యేక సంచికలను తీసుకురావడంలోనూ ఏ పత్రిక సాటి రాదని ప్రజాశక్తి ఇప్పటికే రుజువు చేసింది. అందరి మన్ననలనూ పొందింది. విస్తరణలో ఆలస్యమైనా, సాంకేతిక అభివృద్ధిని సాధించడంలో ప్రజాశక్తి ఏమాత్రం వెనుకంజ వేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో హైదరాబాద్ ఎడిషన్ మొదలైంది. ఆ తర్వాత ఉత్తరాంధ్రలో 1997లో విశాఖపట్నంలో ఎడిషన్ మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రజాశక్తి తొమ్మిది ఎడిషన్లతో, రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది ఎడిషన్లతో పురోగమిస్తోంది. పాత యంత్రాలతో ప్రారంభించిన ప్రజాశక్తి రెండేళ్ల నాటికే ఆఫ్‌సెట్ యంత్రాలను సమకూర్చుకుంది. వనరులు తక్కువైన సమయంలో సిబ్బంది చైతన్యంతో అంతర్గత ప్రయాణం మొదలైంది. కంప్యూటర్ల ప్రవేశం ఆలస్యమైనా, ఒకేసారి పేజీనేషన్‌కు వెళ్లడంలో ప్రజాశక్తి పత్రికారంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పాఠకుల ఆశలకనుగుణంగా నలుపు తెలుపు నుంచి రంగుల్లోకి వెళ్లింది. ప్రపంచవ్యాప్తంగా వీక్షక పాఠకులకు అందుబాటులో ఇంటర్‌నెట్‌లోనూ ప్రజాశక్తిని చేర్చడమైంది. ప్రజాశక్తి అభివృద్ధిలో తమ జీవితాలను త్యాగం చేసి శ్రమించిన వారందరో ఉన్నారు.

కొబ్బరి చీపుర్లతో స్వయం ఉపాధి

చీపుర్లు తయారు చేస్తున్న మహిళ

సంతబొమ్మాళి : కొబ్బరి చీపుర్లతో మహిళలకు స్వయం ఉపాధినిస్తోంది. పుట్టింటిలో ఉపాధి ఇవ్వని వస్తువు వారికి అత్తింట్లో ఉపాధినిస్తోంది. ఇంట్లో సమయం సద్వినియోగం చేసుకుంటూ కొబ్బరి చీపుర్లు తయారీతో స్వయం ఉపాధి పొందుతున్నారు. మండలంలోని తీర ప్రాంతానికి చెందిన పలువురు మహిళలకు కొబ్బరి చెట్ల ఉపయోగం అనేకం. కొబ్బరి కొమ్మలతో మహిళలు చీపుర్లను తయారు చేస్తున్నారు. తీర ప్రాంత గ్రామాల్లో సుమారు వందకు పైగా కుటుంబాలు ఈ దిశగా అడుగులేస్తూ ప్రగతి పథంలో ముందుకు పయనిస్తున్నారు. మండలంలోని మేఘవరం పంచాయతీ సూరాడవానిపేట, మరువాడ పంచాయతీలో చొక్కరవానిపేట, గుడ్డిమీదపేట, మలగాం పంచాయతీలో కారిపేట, సూరాడ వానితోట, దేపల్లివానిపేట, కుముందవానిపేట, మలగాం, లక్కివలస పంచాయతీ గెద్దలపాడు, పిట్టవానిపేట తీర గ్రామాలకు చెందిన మహిళలు ఇంటి వద్దనే ఉంటూ కొబ్బరి చీపుర్లు తయారు చేస్తున్నారు. మహిళలు తమ భర్తలు తెచ్చే చేపలను అమ్ముకుంటూ వచ్చిన ఆదాయం కొద్ది మొత్తంతో కుటుంబ పోషణ భారంగా ఉందని గుర్తించారు. దీంతో పలువురు మహిళలు కూలి పనులు, ఉపాధి పనులు, చేపలు అమ్ముకుంటూనే మిగిలిన ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా కొబ్బరి చీపుర్లు తయారు చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. తీర ప్రాంతాల్లో కొబ్బరి తోటల విస్తీర్ణం ఎక్కువగా ఉంది. దీంతో తోట యజమానులతో మాట్లాడి కొబ్బరి మట్టను ముడిసరుకుగా తక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. ఇలా రోజుకు 5 కిలోల నుంచి 15 కిలోల వరకు కడతారు. ఇలా కట్టిన చీపుర్లను మహిళలు టెక్కలి, నరసన్నపేట, పలాస, శ్రీకాకుళం ప్రాంతాలకు వివిధ వాహనాల్లో వెళ్లి దుకాణాలకు అమ్మకాలు చేస్తున్నారు. కొబ్బరి చీపురు కట్ట రూ.10 నుంచి రూ.20 వరకు అమ్ముతుంటారు. రాజమహేంద్రవరం, విశాఖపట్నం, అమలపురం, ఒడిశా రాష్ట్రం తదితర ప్రాంతాల నుంచి నుంచే వివిధ వ్యాపారులు కొబ్బరి చీపురులను ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. ఇలా ఖర్చులన్నీ పోనూ రోజుకు రూ.200 వరకు మిగులుతోందని మహిళలు పేర్కొంటున్నారు.

రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి

పదేళ్ల క్రితం కొబ్బరి చీపుర్ల తయారీని ప్రారంభించాం. ఇంటి వద్ద తయారు చేసి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసి అమ్మకాలు చేపడుతున్నాం. ఖర్చులు పోనూ రోజుకు రూ.200 వరకు మిగులుతోంది. తక్కువ ఖర్చుతో ఉత్పత్తులు తయారు చేసి అమ్మడం ద్వారా కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది. ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలందించి సహకారం అందిస్తే మరింత మందికి ఉపాధి కల్పిస్తాం. ఆ దిశగా మమ్మల్ని ప్రోత్సహించాలి.

- మైలపిల్లి పరదేశమ్మ, సూరాడవానిపేట

సాటిలేని మేటి ఐతమ్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

సువిశాల ప్రాంగణం.. అనుభవజ్ఞులైన అధ్యాపకులు.. అధునాతన ల్యాబులు.. అతిపెద్ద గ్రంథాలయం.. 'ఆదిత్య' ఇంజినీరింగ్ కళాశాల సొంతం. నిత్యం కొత్త కొత్త ఆవిష్కరణలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ.. వారికి మంచి ప్లేస్‌మెంట్లు కల్పిస్తూ.. ఉత్తరాంధ్రలోనే కాదు.. రాష్ట్రం, దేశంలోనే ఉత్తమమైన ఇంజినీరింగ్ కళాశాలగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒక తల్లి తన బిడ్డకు ప్రేమతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి సమాజం మెచ్చే వ్యక్తిగా తీర్చిదిద్దినట్టు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్, కళాశాల సైతం 22 ఏళ్లుగా వేలాది మందికి సాంకేతిక విద్య అందిస్తూ దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేసేలా ప్రోత్సహిస్తూ ప్రత్యక్షంగా వ్యక్తుల అభివృద్ధికి, పరోక్షంగా సమాజాభివృద్ధికి తన దైనశైలిలో పాటుపడుతుంది. మారుమూల ప్రాంతమైన టెక్కలి మండలం కె.కొత్తూరులో 50 ఎకరాల విస్తీర్ణంలో 2001లో ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా మూడు కోర్సుల్లో 180 సీట్లతో ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం డిప్లొమో, బిటెక్, ఎంబిఎ, ఎంటెక్, బిటెక్ హానర్స్ కోర్సుల ద్వారా 1700కు పైగా ఏటా సీట్లు భర్తీ చేసుకొనే సామర్థ్యానికి అంచెలంచెలుగా ఎదుగుతూ సాంకేతిక విద్యాకుసుమాలను వెదజల్లుతుంది. వంద అధునాతన తరగతి గదులు, 94 పరిశోధనాలయాలు (లేబొరేటరీలు), 8 సమావేశ మందిరాలు, 63 వేలకు పైగా వాల్యూమ్స్ గల పుస్తకాలు, 'ఈ' బుక్స్, డిజిటల్ గ్రంథాలయం, నిరంతరం నైపుణ్యతలను అభివృద్ధి చేసే 'సిఎంస్' ఎక్సెన్స్ ట్రైనింగ్ సెంటర్, బాలికలకు, బాలురకు ప్రత్యేక వసతి గృహాలు, 40కు పైగా బస్సులతో రవాణా సౌకర్యం వంటి మౌలిక వసతులు కలిగి ఉంది. జెఎన్‌టియుజివి విజయనగరం యూనివర్శిటీకి అనుబంధంగా ఉంటూ అటానమస్ స్థాయి కలిగి జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలను అంచనా వేసే విభాగాలైన ఎన్బిఎ, నాక్ 'ఎ ప్లస్', వాషింగ్టన్ ప్రమాణాల్లో భాగంగా టైర్-1 వంటి గుర్తింపు పత్రాలను జారీ చేశాయి. రాష్ట్ర ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో '5'వ ర్యాంకు, ఇండియాలో 77వ ర్యాంకు ఐతమ్ టైమ్స్ మేగ్జైన్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం గుర్తించడం ఒక విశేషం.

ఈ కళాశాలలో అపార అనుభవం ఉన్న 300 మంది అధ్యాపక బృందం ఉంది. వారిలో వంది మంది పిహెచ్ఐ చేసిన వారు ఉన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చుటకు ఎఐసిటిఇ, యుజిసి, డిఎస్‌టి వంటి విభాగాల ద్వారా నిధులు సమాకూరుతున్నాయి. అలాగే పిహెచ్ఐ, ఎంటెక్ విద్యార్థులు పరిశోధన చేసుకొనేందుకు వీలుగా జెఎన్‌టియుజివి విజయగనరం ఐతమ్‌ను పరిశోధనా కేంద్రంగా గుర్తించింది. వీటితో పాటు ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ పార్టనర్షిప్ సెల్ (ఐఐపిసి), ఐడియా ఇన్నోవేష సెల్, ఎంటర్ప్రెన్యూర్ ఇంకుబేషన్ హబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (శాక్), సీడ్ఫండింగ్ ఫర్ స్టార్టప్స్, పలు పరిశ్రమలతో అవగాహనా ఒప్పందాలను టెక్కలి ఆదిత్య కుదుర్చుకుంది. ఐతమ్ క్వాలివాన్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ రూ.2.25 కోట్లు కేటాయించి స్టార్టప్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కళాశాలలో ఉన్న ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగాల కల్పనకు అవసరమైన ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం ద్వారా విద్యార్థి కళాశాలలో చేరిననాటి నుంచే ఉద్యోగం ఎలా సంపాదించాలన్న అంశాలపై దృష్టిసారించి అందుకు అనువైన ప్రణాళికలను రచించి

టెక్కలి 'ఐతమ్' కళాశాల

అమలు చేస్తుంది. ఈ చర్యల వల్ల ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజాలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, కాగ్నిజెంట్, హేక్స్వేర్ వంటి సంస్థలు ఆన్‌లైన్ ద్వారా నమునా పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు తర్ఫీదిస్తున్నాయి. ఫలితంగా 2022 2023 విద్యా సంవత్సరం పూర్తిచేసుకున్న పలు బ్రాంచీలకు చెందిన 1200కు పైగా ఐతమ్ విద్యార్థులు పలు కంపెనీల్లో ఆకర్షనీయమైన వేతనాలతో ఉద్యోగాలను చేజిక్కించుకున్నారు. దశాబ్ధకాలం నుంచి నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల నుంచి విద్యార్థులు చేరి ఐతమ్‌లో విద్యాభ్యాసం చేయడం వల్ల ఐతమ్ ఇమేజ్ ఎంతవరకు వ్యాప్తి అయిందన్న విషయం చెప్పకనే చెబుతుంది. విదేశీ విద్యలో భాగంగా జిఆర్, ట్రోఫిల్, గేట్ వంటి ఉన్నత విద్యలో తర్ఫీదు ఇచ్చి ఏటా వందల సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు కృషి చేస్తుంది. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక అవగాహన పెంచుకోడానికి ఇడిసి, ఎంఎస్ఎంఇ, ఇంకుబేషన్ సెంటర్ల ద్వారా పలువురు విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక, క్రీడలు, వ్యాయామం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు విశాలమైన క్రీడామైదానం, అధునాతన ఇండోర్, ఔట్డోర్ వ్యాయామశాలలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వంటి విభాగాల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఐతమ్‌లో విద్యాభ్యాసం కోసం చేరిన వారంతా బంగారు భవిష్యత్‌కు బాట వేసుకున్న వారేనని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయ పడుతున్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

తమ విద్యార్థులకు విలువలతో కూడిన మంచి విద్యను అందిస్తున్నాం. అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఉద్యోగ సాధనలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కల్పించడమే ఏకైక లక్ష్యంగా కృషి చేస్తున్నాం. వారిని ఉత్తమ పౌరులుగాతీర్చిదిద్దటమే తమ ధ్యేయమని అన్నారు.

- వి.వి.నాగేశ్వరరావు, కళాశాల డైరెక్టర్

తీరానికి చేరిన లక్ష్మయ్య (ఫైల్)

చెన్నైలో హత్యకు గురైన లోకేష్ (ఫైల్)

కష్టాల కడలి

- కెరటాలకు ఎదురీతలో మత్స్యకారుల మృత్యువాత
- తగ్గని వలసలు
- ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

లంగరు వేసిన బోట్లు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

ప్రతి మనిషీ ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా ఉండాలంటే చేపలు, రొయ్యలు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. కెరటాలు ఎదురొడ్డి చేపలు, రొయ్యలు వేటాడే మత్స్యకారుల బతుకులు చూస్తుంటే ఆరోగ్యం అటుంచి.. మరీ దయనీయ స్థితిలో ఉన్నారు. మత్స్యకారుల మృత్యువాత పడుతున్నా ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇటీవల కాలంలో జిల్లాలో పరిస్థితులు చూస్తుంటే రోజుకో మత్స్యకారుడు మృత్యువాత పడుతున్నారు. ఇటీవల గార మండలం బందరువానిపేటకు చెందిన పుక్కళ్ల లక్ష్మయ్య, గుంటు గణపతిరావు, కపాసుకుద్దికు చెందిన బడే ఢిల్లేసు ఒకే రోజు వేటకు వెళ్లి మృత్యువాత పడ్డారు. అలాగే పోలాకి మండలం గుప్పిడపేటకు చెందిన సిరిగిడి కామయ్య వేటకు వెళ్లి చనిపోయారు. సోంపేట మండలం ఇసకలపాలెంకు చెందిన కోనేరు లోకేష్ వేట కోసం చెన్నయ్ వెళ్లి దుండగులు చేతిలో హత్యకు గురయ్యాడు. ఇలా ఏ రోజూ ఏ చావు కబురు వినాల్సి వస్తోందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. కులవృత్తిలో అత్యంత భయంకరమైన ప్రాణాంతకమైన వృత్తి చేపల వేట. ఆంధ్రా తీరం 974 కిలోమీటర్లు, జిల్లాలో 191 కిలో మీటర్లు తీర ప్రాంతంలో మత్స్యకారులకు సరైన వసతులు, జెట్టీలు, హార్బర్లు లేక జీవనోపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్తున్నారు. పశ్చిమబెంగాల్, ఒడిశా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, గుజరాత్, అండమాన్ తీర ప్రాంతాలకు పొట్టకూటి కోసం ఏటా సుమారు 40 వేలపైన వలస వెళ్తున్నారు. వీరిలో సంవత్సరం మొత్తం మీద 30 మందికి పైగా చనిపోతున్నారు. భాష రాక కొందరు తప్పిపోతున్నారు. మరికొందరు ఆ రాష్ట్ర స్థానికులతో చంపబడుతున్నారు. జనాభా లెక్కలు చూసినట్లయితే అతిఎక్కువగా యువ వితంతువులు ఉన్నది మత్స్యకారులలోలే. ఏ ప్రభుత్వమూ ఇప్పటి వరకు మత్స్యకారులపై సామాజిక, ఆర్థిక సర్వేలు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రభుత్వాలు మారుతున్నా దశాబ్ధాలుగా మత్స్యకారుల బాధలు మాత్రం తీరడం లేదు. ఈ వలసలు వెళ్లిన వారిలో వేటలో దారి తప్పి కొందరు, తుపానుల వల్ల మరికొందరు అంతర్జాతీయ ప్రాదేశిక జలాలను దాటి పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, గస్తీవారికి చిక్కి జైళ్లలో మగ్గుతున్నారు.

ఆంధ్రాలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లా, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల నుంచి ఎక్కువగా వలసలు వెళ్తున్నారు. ఈ వలసల బాటలో పెళ్లాం పిల్లలను గ్రామాలను వదిలి నెలల తరబడి వేట సాగిస్తూ కనీస సౌకర్యాలు లేకుండా స్నానం, మరుగుదొడ్లు, తాగునీరు, దుస్తులు లేకుండా సముద్రంపైనే దుర్భరమైన జీవితాన్ని తలసరి వేతనాలూ పొందకుండా గడుపుతూ ప్రమాదవశాత్తు చనిపోతే అనాథ శవంగా వదిలేస్తూ ఇంటి వారికి చివరిచూపు కూడా నోచుకోని విధంగా జీవితాలు గడుపుతున్నారు. చనిపోయిన వారి కుటుంబం, భార్యాపిల్లలు దిక్కులేక తిండి లేక రోడ్డున అడుక్కునే స్థితిలోకి మారుతున్నారు.దుర్భర పరిస్థితి నుంచి, వలస మత్స్యకారులను కాపాడాలని, భద్రత, సరైన వసతులు ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

మహిళలకు సముచిత స్థానం

వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు చింతాడ మంజు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు చింతాడ మంజు అన్నారు. అన్ని రంగాల్లో రానించాలని చట్ట సభలో 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిని అన్నారు. ఇప్పటికే ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళల్లో తన కాళ్లపై తాను నిలబడడానికి ఆర్థికంగా ఎదగడానికి వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా రూ.18,750 ఇటువంటి లంచాలు లేకుండా మహిళలు ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో రుణమాఫీ పేరుతో మహిళలకు మోసం చేసిన చంద్రబాబు జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు విడతలుగా ఆసరా పేరుతో రుణమాఫీ చేశారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేక వేధింపులు అత్యాసారాలు ఎన్నో జరిగాయని, అటువంటి పరిస్థితి వైఎస్ఆర్ ప్రభుత్వంలో ప్రస్తుతం దిశ యాప్ ద్వారా మహిళలపై దాడులు చాలా వరకు తగ్గియని అన్నారు. గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారుల్లో పోషకాహార లోపం వల్ల కలిగే రక్తహీనత, మాతా, శిశు మరణాలు వంటి ఆరోగ్య సమస్యలు నివారించడమే లక్ష్యంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో రోజూ మధ్యాహ్న భోజనం, నెలవారీ పౌష్టికాహారం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. 42వ 'ప్రజాశక్తి' వార్షికోత్సవ సందర్భంగా మాట్లాడారు. ప్రతిపక్షాలు అభివృద్ధి లేదని విమర్శించడం తగదన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తూ జగనన్న సంక్షేమం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఏది చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నేడు జగనన్నతో సాధ్యమైందన్నారు. స్వతంత్రం వచ్చి భారతదేశ చరిత్రలో ఇటువంటి పాలనకు 2 వేలు మంది జనాభాకు ఒక గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి వాటి ద్వారా సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. 1.45 లక్షలు శాశ్వత ఉద్యోగాలు, 265 వేలు గ్రామ వాలంటీర్లు నియమించి 544 సేవలు అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయంలోనూ సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలు రూ.కోటి నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం దండగా అన్న చంద్రబాబు ప్రస్తుతం రైతులపై కపట ప్రేమ చూపుతున్నారన్నారు. ఈ జిల్లాలో వంశధార పేజ్-2 రూ.1080 కోట్లు, నేరాడి బ్యారేజీ రూ.197 కోట్లతో పనులు పూర్తి చేశామన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మిణానికి రూ.850 కోట్లతో టెండర్లకు పిలిచారని అన్నారు. రైతుకు పెట్టుబడి కింద రూ13,500 మూడు విడతలుగా రైతు ఖాతాలో జమచేస్తున్నారన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతు భరోసా కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యవసాయ సంబంధిత ల్యాబ్‌లను ఏర్పాటు చేశారని అన్నారు. ధాన్యం మద్దత్ ధరతో పాటు రైతులు పండించిన పంటలను భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేశారని అన్నారు. ప్రతి రైతుకూ పారదర్శకంగా తమ ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా నాడు-నేడు ద్వారా పాఠశాలలు, కళాశాలలు రూ.వేల కోట్లతో పనులు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులకు కావాల్సిన పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు రెండు జతలు, బూట్లు, పిల్లలకు నాణ్యమైన వంటకాలతో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికీ బడికి రావాలనే ఉద్దేశంతో విద్యార్థి తల్లి అకౌంట్లో రూ.15 వేలు అమ్మవడి పథకం కింద ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. విద్యా దీవన, వసతి దీవన, విదేశీ విద్య పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. నియోజవర్గంలోని సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు పూర్తయితే టెక్కలి పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పోర్టు వల్ల ట్రాన్స్‌ఫోర్టు పెరగడంతో పోర్టు సమీప ఏరియాలో గొడౌన్స్ ఇండస్ట్రియల్ ఏర్పాటు అవుతాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఉద్యోగాలతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అక్కాచెల్లెమ్మలకు ఇళ్లు ఉండాలనే ఆలోచనతో జగనన్న కాలనీ పేరుతో 60 లక్షల ఇళ్లు మంజూరు చేశామన్నారు. లేవుట్ వేసి మొదటి విడతగా 28 లక్షల ఇళ్లు మంజూరు చేశారని, ఇప్పటికే ప్రతి గ్రామంలోనూ అన్నీ ఇళ్లూ పూర్తయ్యాయని తెలిపారు. మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. గతంలో ఎక్కడో ఇల్లు ఇవ్వాలంటే మధ్య వర్తతో ఇచ్చేవారని అన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ఏడాదికి సుమారు రూ.లక్షకు తక్కువ లేకుండా నేరుగా డిబిటి ద్వారా తమ ఖాతాల్లో జమ చేస్తున్నారని అన్నారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీతో కార్యకర్తలు పూర్తిగా అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. సంక్షేమ పాలనతో రాష్ట్రంలో 175కు 17ఒ సీట్లు వైసిపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



ఉత్తిపోతల పథకం

వృథాగా ఉన్న ఎత్తిపోతల పథకం

- వినియోగంలోకి రాని వైనం
- రూ.కోట్ల నిధులు వృథా
- రైతులకు తప్పని వ్యథ

ప్రజాశక్తి- టెక్కలి

ఆరుగాలం శ్రమించే అన్నదాతకి రెండు పంటలు పండించేందుకు గాను సాగునీరందిస్తూ, కరువు ప్రాంతాలకు సాగునీరు కల్పించాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం ఉత్తిపోతల పథకంగానే మిగిలిపోతోంది. దీంతో రైతులకు రెండు పంటలకు నీరందక కరువు బారిన పడడానికి సిద్ధంగా ఉండగా, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పథకం వృథాగా దర్శనమిస్తోంది. ప్రారంభించిన కొద్ది నెలలకే పథకం పరిమితమై మూలకు చేరుకుంది. రాజకీయాల పరిణామాల కారణంగా ఈ పథకం నిలిచిందా? అనాలోచిత నిర్ణయాలతో పథకం నిర్మాణం జరిగిందా? అనే సందేహానికి సమాధానం చెప్పే నాథుడే కరువైనాడు. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని నర్సింగపల్లి, గూడెం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలు మెట్ట ప్రాంతం కావడంతో ఏటా పంటల సమయంలో రైతాంగం, ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కేవలం వర్షాధారం మీదనే ఈ ప్రాంత పంటలు ఆధారపడి ఉండడంతో రైతులు వర్షాల ఆధారంగానే వ్యవసాయం చేస్తూంటారు. ఒక్కొక్క సారి కరువు బాధలనూ రైతులు అనుభవిస్తుంటారు. ఈ ప్రాంతంలో రెండు పంటలు పండించాలంటే ఎత్తిపోతల పథకం కావాలని ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు, రైతులకు సాగునీరందివ్వాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతానికి మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకం మంజూరు చేశారు. దీంతో ఎపిఎస్ఐడిసి ఆధ్వర్యాన సర్వే నిర్వహించారు.

సన్యాసినీలాపురం అనువైన ప్రదేశం...

గూడెం పంచాయతీ పరిధి సన్యాసినీలాపురం వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అనువైన ప్రదేశంగా గుర్తించారు. ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిగితే సమీపంలోని వంశధార ఎడమ ప్రధాన కాలువ నుంచి 49.80 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయవచ్చునని అంచనా వేశారు. ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మిస్తే జరిగితే నర్సింగపల్లికి చెందిన శివారు భూములకు సాగునీరు అందివ్వ వచ్చునని భావించి పైపులైన్లు వేశారు.

రూ.3.48 కోట్లు అంచనా

ఇందుకు రూ.3.438 కోట్లు ఖర్చువుతాయని అంచనా వేశారు. వీటిలో రూ.845 కోట్లు నాబార్డు సహకారంతో నిధులు మంజూరు చేశారు. దీంతో నిర్మాణానికి అన్ని అనుమతులు రావడంతో 2017 మార్చి నెలలో పనులు ప్రారంభించారు. మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం పనులు పూయితే పై రెండు పంచాయతీ పరిధిలోని ఇరవైఒక్క గ్రామాలకు చెందిన రైతులకు సాగునీరు అవసరం కాగా, 3300 ఎకరాలకు సాగునీరు అందివ్వవచ్చునని యోచించారు. మొదటి స్కీం కింద 2700 ఎకరాలకు, రెండో స్కీం కింద 600 ఎకరాలకు సాగునీరు అందివ్వవచ్చునని ప్రణాళిక రూపొందించారు. జరుగుతుండగానే పనులు ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కోడ్ అమలయ్యే దృష్ట్యా ప్రారంభోత్సవాలు జరగకూడదనే నిబంధన ఉండడంతో 2018 డిసెంబరు నెలాఖరులో అప్పటి మంత్రి కింజరాపు ఆచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుల ప్రారంభోత్సవం చేశారు. అయితే నిర్మాణం జరిగిన మొదటి కొద్ది నెలలకే ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించారు. తర్వాత వర్షాలు అనుకూలించడంతో ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు రైతులకు అవసరం లేకుండాపోయింది. తర్వాత రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎత్తిపోతల పథకం ద్వారా వంశధార నీరు పంపింగ్ నిలిపివేశారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందివ్వాలనే ఉద్దేశంతో వంశధార ప్రధాన ఎడమ కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని పూర్తిస్థాయిలో తమకు విడిచిపెట్టాలని పలాసకు చెందిన మంత్రి సీదిరి అప్పలరాజు అధికారులకు ఎత్తిపోతల ఆదేశించారు. దీంతో ఎత్తిపోతల పథకాలకు అవసరమైన వంశధార నీరు సరఫరా జరగకపోవడంతో నీటిని నిలిపివేశారు. గతేడాదీ సాగునీరు అందివ్వకపోవడంతో పథకం ఉత్తిపోతల పథకంగానే దర్శనమిస్తోంది. కాగా, మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకానికి పూర్తిస్థాయి నీరు సరఫరా జరగాలంటే వంశధా ప్రధాన ఎడమ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు సరఫరా జరగాలని అధికారులు భావిస్తున్న తరుణంలో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి ఇక్కడ మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం ఎందుకు నిర్మించారని ఈ ప్రాంత రైతాంగం ప్రశ్నిస్తోంది. కేవలం ఎన్నికల్లో పబ్బం గడుపుకోవడానికి నిర్మాణం చేపట్టారా? లేక రైతుల మీద మమకారంతో నిర్మించారా? అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. కాగా ఇక్కడ ఎత్తిపోతల పథక నిర్మాణ వైనంపై కొన్ని గ్రామాల్లో ఆందోళనలూ నెలకున్నాయి. నర్సింగపల్లి పంచాయతీ పరిధిలోని కొల్లివలస, జగన్నాథపురం వంటి గ్రామాలకు సాగునీరు రాదని, తమకూ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందివ్వాలని ఆయా ప్రాంతాల వారు కోరితే... ముఖలింగాపురం పంచాయతీ పరిధి బెండకాయలపేట వద్ద మరో ఎత్తిపోతల పథక నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టారు. అయితే ప్రస్తుత పథకానికే మోక్షం లేకపోతే ఇంకో పథకం ఎక్కడ నుంచి తెస్తామనే వాదనా వినిపిస్తుంది. ఏదేమైనా రైతాంగ శ్రేయస్సు కోసం నిర్మించిన మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం వృథాగా దర్శనమిస్తోంది. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టే పరికరాలు తుప్పుపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శిలాఫలకం

పంపింగ్ చేయాల్సిన పైపులు

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తికు 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
బొడ్డపాటి శశిరేఖ-తిరుపతిరావు
సర్పంచ్, బెల్లుకోలు, నందిగాం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు - అంకితభావంతో... విపత్కర పరిస్థితులను అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జీరు వెంకటరెడ్డి
టిడిపి నాయకులు,
పంచాయితీ ఆశీల వేలం పాట కాంట్రాక్టర్, టెక్కలి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు - అంకితభావంతో... విపత్కర పరిస్థితులను అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి పూజారి శైలజ
తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పోలాకి మోహన్‌రావు
సర్పంచ్, కాపుతెంబూరు, నందిగాం మండలం.

43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షాన నిలుస్తూ... దినదిన అభివృద్ధి చెందుతున్న 'ప్రజాశక్తి' దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బుడుమూరు తిరుమలరావు
AD., వ్యవసాయ శాఖ, టెక్కలి
గురుబెల్లి రంగారావు
AO., టెక్కలి
వ్యవసాయ కార్యాలయ సిబ్బంది

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతూ ప్రతి అక్షరం-ప్రజల పక్షం నినాదంతో 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
అంగన్వాడి వర్కర్స్ యూనియన్
నౌపడ, సంతబొమ్మాళి మండలం.

కొనసాగు...తోన్న 'ఆఫ్‌షోర్' పనులు

15 ఏళ్లుగా 52 శాతం పనులు మాత్రమే పూర్తి

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని కొండల ప్రాంత, మెట్టు ప్రాంత ప్రజలకు ఎంతో అవసరంగా గుర్తించి 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి టెక్కలి ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర కృషితో రేగులపాడు వద్ద శంకుస్థాపన చేశారు. అయితే ఆ పనులు 2023 వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు 52 శాత మేరకు పనులు పూర్తయ్యాయి. నందిగాం, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లోని 24 ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని, పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ రిజర్వాయరు పనులకు శంకుస్థాపన చేశారు. 1584 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయరు పనులు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈయన పనులు పూర్తవ్వాలంటే ఇంకెన్నాళ్లు పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రూ.127 కోట్లు అంచనా వ్యయంతో జలాశయం పనులు ప్రారంభించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా కాలంలో నిధులు విడుదల కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరేళ్లలో 12 శాతం మాత్రమే పనులు జరిగాయి. 2014 ఎన్నికల సమయంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. 2015 వరకు

ఆఫ్‌షోర్ ఆనకట్ట ప్రధాన గట్టు

ఎటువంటి నిధులు విడుదల కాలేదు. 2017లో గౌతు శ్యామసుందర శివాజీ గడ్డం పెంచి దీక్ష చేపట్టడంతో ప్రభుత్వంలో కదలిక వచిచంది. అప్పట్లో రూ.466.23 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో 2018 జూన్ నాటికి ఆఫ్‌షోర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేలా కృషి చేయాలని ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన అప్పటి రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. అయితే ఆ పనులు ఇప్పటివరకు 52 శాతం మాత్రమే జరిగాయి. టిడిపి ఐదేళ్ల కాలంలో కేవలం 39 శాతం మాత్రమే పనులు చేపట్టారు. 2018 జూన్‌తో గడువు ముగిసిన 2019 జూలై 30 వరకు గడువు పొడిగించారు. రిజర్వాయరు పనుల్లో కదలిక తెలియదు.

వైసిపి హయాంలోనైనా...

2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వంతోనైనా పూర్తవుతుందని రైతుల ఆశలు పెంచుకున్నారు. గతంలో కేటాయించడం నిధులు ఎందుకూ సరిపోవని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిధులు కేటాయింపు జరుగుతుందని, దానికి అనుగుణంగా అంచనాలు వేస్తామని అధికారులు చెబుతున్నారు.

అయితే 2023లో ఎట్టికేలకు రూ.800 కోట్లు మంజూరైన పనులు ప్రారంభమై చకచకా సాగుతున్నాయి. ఇప్పటి వరకు భూసేకరణకు రూ. 225 కోట్లు నిర్వాసితులకు పరిహారంగా అందించారు. మరో రూ.87.34 కోట్లతో ఇప్పటివరకు 52 శాతం పనులు చేశారు. మిగిలిన 48 శాతం పనులు పూర్తిస్థాయిలో జరగాలంటే మంత్రుల చొరవ ఎంతైనా అవసరమని రైతులు కోరుకుంటున్నారు. జలాశయ నిర్మాణ పనుల్లో భాగంగా ఎప్పటి వరకు 16 కిలోమీటర్ల వరదకు పనులు చేపట్టాల్సి ఉండగా, వంద కిలోమీటర్ల మాత్రమే పూర్తి చేశారు. నిర్మాణ పనులు 600 మీటర్ల వరకు పూర్తి చేశారు. వీటితో పాటు ఈ ఏడాది కుడి ఎడమ ప్రధాన కాలువలకు కల్వర్టుల నిర్మాణం పనులకు ప్రారంభించారు. కుడి ప్రధాన కాలువ ఒక కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు జరిగాయి. వచ్చే ఏడాదికైనా ఆఫ్‌షోర్ నిర్మాణాన్ని పూర్తిచేసి మెట్టు ప్రాంత రైతులకు సాగునీరు అందించి నందిగామ మండల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

పనులు చేస్తున్న కూలీలు

అభివృద్ధిపథంలో మెట్టూరు

ప్రజాశక్తి - కొత్తూరు

మండలంలోని మెట్టూరు పంచాయతీ మాజీ సర్పంచి మొజ్జడ కష్ణమ్మ అశీస్సులతో సర్పంచ్ రుక్మిణి ప్రతినిధి మొజ్జడ చక్రపాణి ఆధ్వర్యంలో మెట్టూరు పంచాయతీ శరవేగంగా అభివద్ధి చెందుతోంది. పంచాయతీలో కోట్లాది రూపాయలు ఖర్చుతో సిమెంటు రహదారులు, మురుగు నీటి కాలువలు, రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, అదనపు పాఠశాల భవనాలు నూతనంగా నిర్మాణాలు చేపట్టారు. కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సుమారు కోటి రూపాయలతో నాడు,నేడు పనులు పూర్తి చేశామన్నారు.

అభినందిస్తున్న రామ్మోహనరావు (ఫైల్)

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అనే నినాదంతో
పత్రికా రంగంలో ప్రజా సమస్యలను
ఎజెండాగా చేసుకుని పోరాడుతున్న
ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎం.పావని
ఎం.పి.డి.ఓ., కొత్తూరు.
ఎన్. ప్రేమలత
ఎ.పి.ఓ, కొత్తూరు.
ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది - కొత్తూరు మండలం.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అనే నినాదంతో
పత్రికా రంగంలో ప్రజా సమస్యలను
ఎజెండాగా చేసుకుని పోరాడుతున్న
ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
ఎం.పావని
ఎం.పి.డి.ఓ., కొత్తూరు.
బసవ రాంబాబు
ఎ.ఓ
ఆర్. క్రిష్ణరావు
ఇ.ఓ.పి.ఆర్.డి
మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది-కొత్తూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
ప్రజాసమస్యలను ఎలుగెత్తిచాటుతూ,
నిజాయితీ, నిర్భీతిగా వార్తా కథనాలు ప్రచురిస్తూ...
దినదినం దూసుకుపోతున్న
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
యు. విమల కుమారి
ఐ.సి.డి.ఎస్ పిఓ, కొత్తూరు ప్రాజెక్ట్
బి. జగన్నాధం
సీనియర్ అసిస్టెంట్
కె. సుధవాణి
సూపర్‌వైజర్.
మరియు ఐ.సి.డి.ఎస్ కొత్తూరు ప్రాజెక్ట్ సిబ్బంది, కొత్తూరు

PRAJASAKTI 43rd Anniversary
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పలక్షం
ప్రతి పదం - ప్రజా హితం
ప్రతి నిత్యం ప్రజా సంక్షేమం కోసం
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎన్. రమణమూర్తి
ఎన్. ప్రవీణ్
శ్రీ వెంకటేశ్వర టింబర్ డిపో
నరేంద్రపురం, నందిగాం మండలం.

ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ...
దినదిన అభివృద్ధి చెందుతున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43rd Anniversary
కె. క్రిష్ణమూర్తి
హౌసింగ్ ఎ.ఇ., నందిగాం మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పలక్షం... ప్రతి పదం - ప్రజా హితం...
ప్రతి నిత్యం - ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న
"ప్రజాశక్తి"కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
పి. శ్రీకాంత్ వర్మ
వ్యవసాయాధికారి, నందిగాం మండలం

ఆధునికత మింగేసింది

ఒకప్పుడు వీరి చేతిలోని కుంచె అద్భుతాలను చిత్రీకరించింది. ఇప్పుడు ఆధునికతతో పోటీపడలేక ఆ ఓడిపోయి ఉసూరుమంటోంది. బతుకు బండి లాగడం భారమై కమర్షియల్ ఆర్టిస్టులు సాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు.

ప్రజాశక్తి- జలుమూరు

జీవ కళ ఉట్టిపడే విధంగా చిత్రాలను, ప్రకటనలను రాస్తూ కళాభిమానులకు గొప్ప అనుభూతిని కల్పించే చిత్రకారులు (కమర్షియల్ ఆర్టిస్టులు) ఆధునికతతో పోటీపడలేక కునారిల్లుతున్నారు.

అంబేద్కర్ చిత్రాన్ని వేస్తున్న కళాకారుడు

నియోజకవర్గంలోని నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాల పరిధిలో సుమారు 200 మందికి పైగా కమర్షియల్ ఆర్టిస్టులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. గతంలో వీరందరూ క్లాత్ బ్యానర్లపై చిత్రాలు గీస్తూ, అక్షరాలు రాస్తూ కాలం గడిపేవారు. అలాగే గోడలపై వివిధ సంస్థల ప్రచార చిత్రాలను రాస్తూ జీవనం సాగించేవారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి క్లాత్ బ్యానర్స్ రాసేవారు. ఎయిడ్స్ వ్యాధి అవగాహనపై ప్రజలను ఆకర్షించే చిత్రాలను గోడలపై అద్భుతంగా చిత్రించి ఔరా అనిపించుకున్న కమర్షియల్ ఆర్టిస్టులు అధునికత పుణ్యమా అని ఉపాధి లేక విలవిలలాడుతున్నారు.

ప్రస్తుతం ఫ్లెక్సీలు అందుబాటులోకి రావడంతో ప్రజలు అతి తక్కువ సమయంలో ఫ్లెక్సీలను ముద్రించుకుంటున్నారు. ఫ్లెక్సీలు ప్లాస్టిక్ షీట్‌పై ముద్రిస్తారు. ఇవి మట్టిలో మిళతం కాక పర్యావరణానికి హానికరంగా పరిణమిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చేసే ప్రచారాలకు కూడా ఫ్లెక్సీలను ఉపయోగిస్తుండడం విచారకరం. ప్రభుత్వం వృత్తి కళాకారులకు ఆదుకొనేందుకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం చేస్తోంది. ఆ పథకాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కూడా తమకు లేదని కమర్షియల్ ఆర్టిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రంగాలను ఆదుకున్న ప్రభుత్వం మా రంగాన్ని విస్మరించారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పథకాల ప్రకటనలకు క్లాత్ బ్యానర్లు వినియోగించాలని, గోడ చిత్రాల ద్వారా ప్రచారం చేసి తమను ఆదుకోవడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కమర్షియల్ ఆర్టిస్టులు కోరుతున్నారు. తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇళ్ల స్థలాలు

మంజూరు చేయాలని కమర్షియల్ ఆర్టిస్టులు కోరుతున్నారు.

ప్రజాశక్తికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 43rd Anniversary
అక్షర సత్యాలతో.. అభ్యుదయ భావాలతో
సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో
ముందుకు వెళ్తున్న
ప్రజాశక్తికు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి, టెక్కలి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
43rd Anniversary
శారద
జలజాక్షి
కోకిల
అంగన్వాడీ సూపర్‌వైజర్స్ నందిగాం మండలం.
పి. శోభారాణి
ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు అఫీసర్, టెక్కలి.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఇవియే శుభాకాంక్షలు
బెలుసొంటి నాగేశ్వరరావు
అధ్యక్షులు
లాడి శ్రీనివాసరావు
కార్యదర్శి
బంగారం, వెండి వర్తక సంఘం - టెక్కలి

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం అనే నినాదంతో పత్రికా రంగంలో ప్రజా సమస్యలను ఎజెండాగా చేసుకుని పోరాడుతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43rd Anniversary
ఎస్. రాధరాణి
డి.ఇ
బి. దుర్గా ప్రసాద్‌రావు
జె.ఇ
యు. గోవిందరావు
మండల ఇంజనీర్
ప్రజా పరిషత్ ఇంజనీర్ సిబ్బంది-కొత్తూరు మండలం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఇవియే శుభాకాంక్షలు
దుక్క భూషణ్ రెడ్డి
సర్పంచ్, నర్సాపురం, పంచాయితీ, సంతబొమ్మాళి మండలం
సంపతిరావు మల్లేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి, నర్సాపురం
మరియు సచివాలయ సిబ్బంది, నర్సాపురం

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
NARASIMHA
CONSTRUCTIONS AND CONSULTENCY
CONSTRUCTION & EXECUTION - SUDA PLANS & APPROVALS
BUILDINGS/LAYOUTS/INDUSTRYS
Interior & Elevation Design
Survey Numbers Confirmation
land Survey & Combined FMBs
Er. Sattaru lakshmipathi
Tekkali, Cell: 8897577899
Er. N. TARUN TEJA
Sainik Nagar, Tolusurupalli Road,
Tekkali, Cell: 9133493848.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
టెక్కలి గ్రామపంచాయతీ
గొండెలి సుజాత
సర్పంచ్, టెక్కలి
బొడ్డేపల్లి రామారావు
కార్యనిర్వహణాధికారి, టెక్కలి
మరియు పంచాయతి సిబ్బంది
పాలకవర్గ సభ్యులు
గొండేల సుజాత - సర్పంచ్
గండి విశ్వశాంతి - ఉపసర్పంచ్
1. సువ్వారి రాజేశ్వరరావు
2. దివ్వల పోలయ్య
3. వైశ్యరాజు అశోక్‌రాజు
4. దుప్పల మోహిని
5. కంచరాన సావిత్రి
6. బమ్మిడి గురివినాయుడు
7. ధవళ జ్యోత్స్న
8. బొంగు నాగమణి
9. అట్ల రమణమూర్తి
10. నూనెల సోమేశ్వరరావు
11. కింతలి తిరుమలకుమార్
12. త్రునో హేమలత మెహరా
13. బలగ చామంతి
14. దాడి ధర్మారావు
16. మండల రజిని
17. పీత రమణ బాబు
18. పింకి ప్రధానో
19. బంజీరు పవిత్ర
20. తోట లోకేశ్వరరావు

తేలినీలాపురంపై శీతకన్ను

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

విదేశీ విహంగాల విడిది కేంద్రమైన తేలినీలాపురంలో ఇటీవల కాలంలో విదేశీ పక్షులు అకారణంగా మృతువాత పడుతుండడంతో.. ఈ ఏడాది వస్తాయి లేదోని స్థానికలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విదేశీ విహంగాల అకారణ మరణాలకు కారణాలు తెలియడంలేదు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం తేలినీలాపురానికి కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైబీరియా

ప్రాంతం నుంచి ఫెలిఖోన్ (గూడ కొంగ), పాయింటెడ్బార్ వంటి పక్షులు ఏటా అక్టోబరు, నంబరు నెలల మధ్యలో వస్తాయి. మే, జూన్ నెలల్లో తిరిగి ప్రయాణమవుతాయి. ఈ మధ్యలో అవి వాటి సంతానాన్ని ఉత్పత్తి చేసుకొని వాటి పిల్లలను పెద్దవి అయిన తరువాత వాటిని తీసుకొని వెళ్లిపోతాయి. ఎగరలేని పిల్లలను వదిలేస్తాయి. ఆ పిల్లలను గ్రామస్తులు, అటవీశాఖ అధికారులు సంరక్షిస్తుంటారు. ఈ విదేశీ అతిథులను చూసేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు రావడంతో ప్రభుత్వం విదేశీ పక్షులపై నుంచి వీక్షించేందుకు స్కైటవర్‌ను ఏర్పాటు చేశారు. ఈ టవర్ సైతం శిథిలావస్థకు చేరుకుంది. తేలినీలాపురం వచ్చిన అధికారులు, నాయకులు ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పిస్తుంటారు. కానీ, ఆ హామీలు నీటిపై రాతలుగా మారాయి తప్ప ఏ మాత్రం ముందుకెళ్లడం లేదు. ప్రభత్వం ఏర్పాటు చేసిన అతిథిగృహంలో సౌకర్యాలు లేక బిక్కుబిక్కు మంటోంది.

చింత చెట్లపైనే వాటి ఆశ్రయం

తేలినీలాపురంలో ఒకే ప్రాంతంలో ఉన్న చింత చెట్లపైనే ఏటా విదేశీ అతిథులు ఆశ్రయంగా మార్చుకున్నాయి. చింత చెట్లు తప్ప మరి ఏ చెట్ల పైన ఆశ్రయం ఏర్పరచుకోవు. అయితే 2018లో వచ్చిన తిత్లీ తుపాను కారణంగా పలు చింత చెట్లు పడిపోగా, ఉన్న చెట్ల పైన సర్ధుకుంటున్నాయి.

బిక్కుబిక్కుమంటూ...

ఆది నుంచీ విదేశీ అతిథులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయి. మొదట్లో వేటగాళ్ల బారిన పడి పలు పక్షులు చనిపోగా, అనంతరం అటవీశాఖ అధికారులు, గ్రామస్తుల చొరవతో వేటగాళ్ల బారి నుంచి విదేశీ అతిథులు రక్షణ పొందాయి. అనంతరం ఈ పక్షులకు చెట్టు పిల్లి రూపంలో మరో గండం ఎదురైంది. వీటి బారి నుంచీ కాపాడేందుకు అటవీశాఖ అధికారులు ఓ గార్డెన్ నియమించి చెట్టు పెళ్లి బారి నుంచి విదేశీ అతిథులకు రక్షణ కల్పించారు. గత కొన్ని రోజులుగా పెలికాన్ జాతికి చెందిన విదేశీ పక్షులు ఒక్కొక్కటిగా మృతి చెందడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

ఎన్నో వేల కిలోమీటర్ల దూరం నుంచి తమ గ్రామానికి ఏటా వస్తున్న విదేశీ అతిథులు రాకను తేలినీలాపురం గ్రామస్తులు సంబర పడతారు. వీటి రాకతో తమ గ్రామంలో పుష్కలంగా పంటలు పండుతున్నాయని నమ్ముతారు. అందుకే ఏటా వీటి రాక కోసం ఆ గ్రామస్తులు ఎదురు చూస్తుంటారు. అంతేకకుండా అవి వదిలి వెళ్లిన వాటి సంతానాన్ని ఫారెస్టు అధికారులతో కలిసి గ్రామస్తులు ఆ పిల్లలను సంరక్షిస్తూ ఉంటారు.

విదేశీ అతిథులు జీవన విధానం ఓ ప్రత్యేక శైలిని సంతరించుకుంది. దగ్గర్లో ఉన్న సముద్రపు పరలోను, చెరువుల్లోనూ పెద్దపెద్ద చేపలు వేటాడి వాటి జీవనాన్ని కొనసాగిస్తాయి. చేపలు వేటాడి తెచ్చి వాటి పిల్లలను తినిపిస్తుంటే ఆ దృశ్యం కనులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంటాయి.



పోర్టు నిర్వాసితుల గోడు పట్టదా?

● ఉప్పునీటి ప్రాంతంలో ఆర్అండ్ఆర్ కాలనీ

● మూలపేటలో నిత్యం ఆందోళనలు

ప్రజాశక్తి- నౌపడ

తమ ప్రాంతంలో పోర్టు నిర్మాణమవుతుందని ఉన్న ఇంటిని, తాము ఆధారపడి జీవిస్తున్న పంట భూములను త్యాగం చేశారు. స్థానికంగా ఉపాధితో పాటు పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని ఆశపడ్డారు. జిల్లా అభివృద్ధిలో తమ గ్రామం మూల స్తంభంగా నిలుస్తుందన్న పాలకుల మాటలు నమ్మారు. పోర్టు కోసం రెండు గ్రామాలను తరలించి అన్ని హంగులతో.. అధునాతన వసతులతో.. కాలనీ నిర్మాణం చేపడుతామని అధికారులు మాటలు విన్నారు. ఇంతలో తమ కోసం నిర్మిస్తున్న ఆర్అండ్ఆర్ కాలనీ లోతట్టు ప్రాంతమని, ఉప్పునీరు పడుతుందని తెలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోర్టు నిర్మాణం పనులు ప్రారంభించి మూడు నెలలు కావస్తున్నా నిర్వాసితులకు ఉపాధి మార్గాలు చూపించకపోవడంపై మండిపడుతున్నారు. మరోవైపు ఇప్పటికీ భూములు ఇవ్వని పలువురు రైతుల పంటలను బలవంతంగా బుల్డోజర్ల పెట్టి ధ్వంసం చేశారు. వీరి గోడు పట్టించుకోకుండా పాలకులు, అధికారులు ఏకపక్ష ధోరణితో పోతున్నారని నిర్వాసితులు వాపోతున్నారు. తమ గ్రామంలో బయట వారి పెత్తనం ఎక్కువైందని.. వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్నామని.. నిత్యం ఏదో ఒక ఆందోళన మూలపేట జరుగుతూనే ఉంది. దీనిపై పోలీసులను ప్రయోగించి ఆందోళన చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని ప్రభుత్వం హెచ్చరిస్తుందని నిర్వాసితులు తెలిపారు.

లోతట్టు ప్రాంతంలో ఉన్న ఆర్అండ్ఆర్ కాలనీ ప్రదేశం

జిల్లాలో తీరప్రాంత అభివృద్ధి, వ్యాపారం, ఉపాధి అవకాశాలు మెరుగుపడాలనే ఉద్దేశంతో సంతబొమ్మాళి మండలం మూలపేట, విష్ణుచక్రం గ్రామాల వద్ద సుమారు 1014 ఎకరాల విస్తీర్ణంలో పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.4,961.91 కోట్ల అంచనా వ్యయంతో ఏప్రిల్ 19న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దీనికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మొదటి దశలో నాలుగు బెర్తులు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 1914 ఎకరాల్లో 850 ఎకరాలు పోర్టు కోసం, 370 ఎకరాలు. రైలు, రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. ప్రస్తుతం మూలపేట సముద్ర తీరంలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

ఆర్అండ్ఆర్ కాలనీపై నిర్వాసితుల అభ్యంతరం

నౌపడలోని సాల్ట్ క్వార్టర్స్ వెనుక భాగంలో 58 ఎకరాల్లో రూ.109 కోట్లతో ఆర్ అండ్ ఆర్ కాలనీ పనులను ప్రభుత్వం చేపడుతుంది. దీని కోసం నౌపడలో వంద మంది రైతుల వద్ద నుంచి ఎకరాకు రూ.26 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి భూమిని సేకరించారు. ఆగస్టు నెల 7న ఆర్ఆండ్ఆర్ కాలనీ పనులకు బదిలీ అయిన టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు శంకుస్థాపన చేశారు. దీనికి నిర్వాసితులు ఎవరూ హాజరుకాలేదు. పెద్దఎత్తున్న ఏర్పాట్లు చేసినా ఒక్కరూ రాకపోవడంతో అధికారులే పూజలు చేసి వెనుదిరిగారు. తమ గోడు పట్టించుకోకుండా, సమస్యలను వినకుండా ముందుకు వెళ్లడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. నౌపడలోని పలువురు రైతులు ఈ భూములు ఇవ్వలేదు. కాలనీకి సంబంధించి ఇంకా 12 ఎకరాలు రైతులు వద్ద నుంచి సేకరించాల్సి ఉంది. అయినా అధికారులు మాత్రం కాంట్రాక్టర్లను పిలిచి పనులు ముమ్మరం చేశారు. ప్రస్తుతం అక్కడ చదును పనులు చేస్తున్నారు. దీనిపై అధిక శాతం నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

లోతట్టు ప్రాంతంలో...

మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లోని సుమారు 500 మందికి పునరావాసం కల్పించే స్థలం లోతట్టు ప్రాంతమని నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతం కావడంతో ఏటా ముంపునకు గురవుతుందని ఆందోళన చెందుతున్నారు. మూలపేట, విష్ణుచక్రం గ్రామాలు సముద్ర మట్టానికి ఏడు అడుగులు ఎత్తులో ఉంటే.. నౌపడ మూడు అడుగుల ఎత్తు లోనే ఉంది. లోతట్టు ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షానికే వరద ముంచెత్తుతుంది. కేవలం మౌలిక వసతులు ఉంటే సరిపోదని, జీవనాధారమైన వనరులు ఉండే ప్రదేశంలో, పట్టణ ప్రాంతంలో కాలనీ నిర్మించాలని పలువురు నిర్వాసితులు జూలై నెలలో టెక్కలి సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. అయితే అప్పటికే ఆర్అండ్ఆర్ కాలనీ స్థల నిర్మాణ పనులు చేపట్టామని, పనులు ఆపే ప్రసక్తేలేదని (మిగతా 11లో)

పోర్టు నిర్వాసితుల గోడు పట్టదా?

(10వ పేజీ తరువాయి)

అప్పటి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెగేసి చెప్పారు. భూ సేకరణ సమయంలో నిర్వాసితుని ప్రతి సమస్యనూ విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు... ఇప్పుడు మాట మారుస్తున్నారని నిర్వాసితుల ఆరోపిస్తున్నారు. అధికారుల తీరుపై నిర్వాసితులు మండిపడుతున్నారు.

ఉప్పునీటితో తప్పని తిప్పలు

మూలపేటకు చెందిన నారం నాయుడు అనే రైతు నౌపడ ఆర్అండ్ఆర్ కాలనీ ప్రాంతంలో 25 అడుగుల లోతు వరకు ఒక బోరును వేయించారు. అయితే ఐదు డిగ్రీల సాంద్రత ఉప్పునీరు పడింది. దీంతో అక్కడ నిర్వాసితులకు కాలనీ ఏర్పాటు చేస్తే తీవ్రంగా నష్టపోతామని పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఇటీవల మూలపేటలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధ్యక్షతన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఉప్పునీటిపై ఆందోళన చెందవద్దని, ప్రతి కుటుంబానికీ వంద లీటర్ల తాగునీటిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే వంద లీటర్లు తాగునీరు కుటుంబానికి అందిస్తే తమ పశువులకు నీరు అవసరమైతే ఏ విధంగా సరిపోతుందని నిర్వాసితులు ప్రశ్నిస్తున్నారు.

బలవంతంగా పంటలు ధ్వంసం

పోర్టు భూసేకరణకు వ్యతిరేకిస్తూ ఇప్పటి వరకు 43 మంది రైతులు 48 ఎకరాలు పంటపొలాలను ప్రభుత్వానికి అప్పగించలేదు. వీరిలో కొంతమంది తమ పొలాల్లో వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే కలెక్టర్ ఆదేశించారంటూ రెవెన్యూ అధికారులు పోలీసుల సమక్షంలో బలవంతంగా బుల్డోజర్లు పెట్టి వరి పంటను ధ్వంసం చేశారు. అడ్డుకున్న రైతులను బలవంతంగా పోలీసులు నెట్టేశారు. మూడు రోజులపాటు బుల్డోజర్లతో మూలపేటలో నిర్వాసితులు పండిస్తున్న పంటలన్నిటినీ నాశనం చేశారు. దీనిపై సిపిఎం జిల్లా నాయకుల బృందం మూలపేట వెళ్లి నిర్వాసితులకు పరామర్శించారు. అనంతరం బాధితులతో కలిసి పంట పొలాల్లో నాట్లు వేశారు. ఏం అడ్డొచ్చిందని పంటలను నాశనం చేశారంటూ రెవెన్యూ అధికారులను నాయకులు ప్రశ్నించగా, పోలీసులు బలవంతంగా వారిని అరెస్టు చేశారు. భూములు ఇవ్వకపోతే పంటలను నాశనం చేయడం దారుణమని పలువురు బాధితులు కంట తడిపెట్టారు.

నిత్యం ఆందోళనలు

నిర్వాసితులకు తొలుత ఇచ్చిన హామీలు, ప్రస్తుతం జరుగుతున్న పనుల తీరుపై రెండు గ్రామాల ప్రజలు పదేపదే ఆందోళనలు దిగుతున్నారు. గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేసుకుంటున్నారు. న్యాయం జరిగేవరకు పోర్టు పనులు నిలిపివేయాలని నిరసనలు చేపడుతున్నారు. వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని ఆపాలని కోరుతున్నారు. అధికార పార్టీ నేతల అనుచరులకే కాంట్రాక్టు పనులు అప్పగిస్తున్నారని ఆరోపి స్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట పోలీసులు, నిర్వాసితులకు మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తమతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండానే పనులు చేపడుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మూలపేట, విష్ణుచక్రం గ్రామాలకు వెళ్లే రహదారి ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో ప్రయాణాలకు ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. నిత్యం భారీ వాహనాలతో రోడ్డు, వంతెనలు ఛిద్రమై ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

నేతల అనుచరులదే హవా

అధికార పార్టీ నేత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తమ అనుచ రులకే పోర్టు నిర్మాణ పనుల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తు న్నారు. పోర్టు కోసం సర్వం త్యాగం చేసిన ప్రజలకు ఉపాధి మార్గాలు కరువయ్యాయి. ప్రజలను విభజించి పాలించి సిద్ధాంతంతో నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారు. భూ సేకరణ సమయంలో ప్రాధాన్యత ఇచ్చి. పనులు ప్రారంభమైననాటికీ మాకు పనులు అప్పగించడం లేదు. ఇప్పటికైనా నిర్వాసితులకు ఉపాధి మార్గాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

– జీరు బాబూరావు, మూలపేట సర్పంచ్

ఉప్పు నీరు తాగి బతకాలా?

పోర్టు నిర్మాణంలో భాగంగా 60 సెంట్లు భూమి కోల్పోయాను. నౌపడలో నిర్మించే కాలనీతో మాకు నష్టం కలుగు తుంది. పిల్లలను పెంచుకునే పశువులు ఉప్పు నీరు తాగి బతకాలా? ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భూములను దౌర్జన్యంగా లాగేసుకుంటున్నారు. ఎదురు తిరిగితే కేసులు పెడతామంటూ భయపెట్టిస్తున్నారు. గ్రామంలో దాదాపు 50 మంది వరకు సంతకాలు పెట్టలేదు. మొదట్లో నచ్చిన దగ్గర స్థలాలు ఇస్తామని చెప్పి... ఇప్పుడు కీడు తలపెట్టారు.

– తాతారావు, మూలపేట

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిత్యం ప్రజాసమస్యలపై వెలుగెత్తి
చాటుతూ ప్రజాపక్షాన నిలిచిన
ప్రజాశక్తి 42 వసంతాలు పూర్తిచేసుకొని
43వ వసంతంలోకి
అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు.
శ్రీ దువ్వాడ శ్రీనివాస్
MLC
టెక్కలి నియోజకవర్గం, శ్రీకాకుళం.
శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్.
వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,
నియోజకవర్గం ప్రజలు - టెక్కలి నియోజకవర్గం

PRAJASAKTI 43rd Anniversary
ప్రజాశక్తి
43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కెల్లి లక్ష్మి
సర్పంచ్, ఉమిలాడ,
సంతబొమ్మాళి మండలం.
అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు అంకితభావంతో...
విపత్కర పరిస్థితులను అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి
కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కెల్లి జగన్నాయకులు (గోవింద్)
పిఎసిఎస్ చైర్మన్, సంతబొమ్మాళి
వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,
నియోజకవర్గం ప్రజలు - సంతబొమ్మాళి.

PRAJASAKTI 43rd Anniversary
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'
అనే నినాదంతో పేద ప్రజలకు,
బడుగు బలహీన వర్గాలకు,
కార్మికులకు అండగా ఉంటూ...
నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ...
అందరి మన్ననలు పొందుతున్న
ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
జోగి రాములమ్మ
సర్పంచ్, జగన్నాథపురం &
వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు,
మత్స్యకార సామాజిక సాంస్కృతిక సమితి జిల్లా ఉపాధ్యక్షులు
సంతబొమ్మాళి మండలం.